అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
శుక్రవారం 23 జూన్ 2023

యువ ఉత్సవ్ భారత్-ఏ2047 పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- భువనగిరి

ఈ నెల 24న జిల్లాలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యువజన వ్యవహారాల క్రీడా మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం నెహ్రూ యువ కేంద్రం నల్గొండ ఆధ్వర్యంలో నిర్వహించేయువ ఉత్సవ్- భారత్ -ఏ 2047 పోస్టర్‌ను గురువారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి జిల్లా యువజన క్రీడల అధికారి కే ధనంజనేయులు, నెహ్రూ యువ కేంద్ర నల్గొండ జిల్లా అధికారి ప్రవీణ్ సింగ్ తో కలిసి ఆవిష్కరించారు. జిల్లాలో 15 నుండి 29 ఏండ్ల వయస్సు గల యువతీ యువకులు ఈ పోటీలో పాల్గొనడానికి అర్హులు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండా నాయక్, కార్యాలయ సిబ్బంది సిలువేరు సైదులు మురళి పాల్గొన్నారు.

ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నాగారం

ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి, గుంతకండ్ల ముకుందరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామాలలో ఇరువురు వేరువేరుగా పార్టీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 26న తిరుమలగిరి పట్టణ కేంద్రంలో జరిగే ప్రగతి నివేదన సభకు ఐటిశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి వస్తున్నారని, సభకు పార్టీ కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బోయిని లింగామల్లు, ఈదుల కిరణ్, ఈరేటి అంజి, తీగుళ్ల ప్రశాంత్, బండ గొర్ల ఎల్లయ్య, వేముల రామ్మూర్తి, చిత్తలూరి యాదగిరి, బొమ్మగాని నాగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.3లక్షలతోపాటు ఇంటి స్థలం ఇవ్వాలి

- పట్టాలు ఇచ్చి తీసుకోవడం దారుణం
- జులై3న చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలి
- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇంటి నిర్మాణానికి గృహలక్ష్మి పథకం కింద రూ.3లక్షలతో పాటు, ఇంటి స్థలం ఇవ్వాలని కోరుతూ జులై 3న నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు జూలకంటి రంగారెడ్డి, తీగల సాగర్ పిలుపునిచ్చారు. గురువారం నల్లగొండ జిల్లాకేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా సమావేశం నారి ఐలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే కుటుంబంలో ఎక్కువమంది చిన్నచిన్న ఇండ్లలో ఉంటున్నారని, పెండ్లైన కుటుంబాలు ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితి ఉందన్నారు. నియోజకవర్గ కేంద్రాలలోని కొన్ని గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించిన పంపిణీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ఇండ్ల స్థలాల పంపిణీ జీవోను రద్దు చేసిందని దానిని వెంటనే పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఎన్నికల ముందు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు పూర్తయిన వాటికి బిల్లులు కూడా చెల్లించలేదని గుర్తు చేశారు. అలా కాకుండా గృహలక్ష్మి పథకం కింద మంజూరైన వాటికి వెంట వెంటనే బిల్లులు చేసి చెల్లించాలని కోరారు. లబ్ధిదారులు 3లక్షలు ఇస్తారనే ఉద్దేశంతో ఇండ్లు నిర్మించుకుంటే ప్రభుత్వం ఇవ్వకపోతే అప్పుల పాలవుతారని చెప్పారు. జిల్లాలో ప్రభుత్వం కొన్ని గ్రామాల్లో ఇండ్ల పట్టాలి ఇచ్చి మళ్లీ తీసుకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో వందల ఎకరాల భూమి ప్రభుత్వ ఆధీనంలో ఉందని, ఆ భూములలో పేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ 3లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల పోరాట వేదిక నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, తుమ్మల వీరారెడ్డి,కూన్‌రెడ్డి నాగిరెడ్డి, పాలడుగు నాగార్జున,కందాల ప్రమీల, బండా శ్రీశైలం, సిహెచ్.లక్ష్మీనారాయణ, సయ్యద్‌హాషం, పాలడుగు ప్రభావతి, వీరపల్లి వెంకటేశ్వర్లు, సీఐటీయూ రాష్ట్రనాయకురాలు రమా, పోలబోయిన వరలక్ష్మి, బొజ్జ చిన్న వెంకులు,కొండ వెంకన్న, ఎండి.సలీం, దండెపల్లి సరోజ, తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగం అజరామరం

- రాష్ట్ర సాధనలో వారి పాత్ర చిరస్మరణీయం
- అమర వీరుల కుటుంబాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండ
- త్యాగాల పునాదుల మీదనే రాష్ట్ర సాధన-మంత్రి జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్ర సాధనలో అమరుల త్యాగం అజరామరమని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కొనియాడారు. రాష్ట్రావతరణ దినోత్సవ దశాబ్ది వేడుకల్లో బాగంగా చివరి రోజు అమరవీరుల దినోత్సవాన్ని గురువారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సద్దుల చెరువు వద్ద జరిగిన దశాబ్దిఉత్సవాల ముగింపు వేడుకల్లో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం జరుగుతున్న ఉద్యమ సమయంలో కేంద్రం పన్నిన కుట్రలకు,విపక్షాలు చిందిన విషపు రాజకీయాలకు వారు ఆత్మలను బలిదాన మిచ్చారని ఆయన తెలిపారు. తెలంగాణా రాష్ట్ర చరిత్రలో వారి పాత్ర చిరస్మరణీయంగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. వారి స్ఫూర్తి వర్తమానానికి అందించాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమన్నారు. అందులో భాగంగానే ప్రతి ఏటా అమరవీరుల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. చంద్రబాబు, వైఎస్ఆర్‌లు తెలంగాణ అంశంలో ఒక్కటై చేసిన కుయుక్తులు కుడా వారి బలిదానాలకు కారణమయ్యాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రకటన వెలువడిన మీదట వైరి వర్గాలు ఒక్కటై తెలంగాణకు వ్యతిరేకంగా సీమాంధ్రులు ఏకం కావడం కుడా వారి బలిదానాలకు కారణాలలో ఒక్కటన్నారు. అమరవీరుల కుటుంబాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండ దండలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అమరవీరులను స్మరించుకునేందుకే రాష్ట్ర ప్రభుత్వం అమరవీరుల దినోత్సవం ఏర్పాటు చేసిందన్నారు. సాధించుకున్న రాష్ట్రంలో తొమ్మిదేండ్లుగా సాగుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా మారిందన్నారు. బీళ్లుగా మారిన పంటపొలాలకు సమృద్ధిగా సాగునీరు, ఇంటింటికి మంచినీరు,24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాలో తెలంగాణ రాష్ట్రంతో మరెవరూ పోటీ పడలేని విధంగా మార్పు తీసుకొచ్చామన్నారు. ఎక్కడ అభివృద్ధి జరిగిందో అక్కడి నుండే దశాబ్ది ఉత్సవాలు మొదలు పెట్టమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రూపొందించిన రాష్ట్రావతరణ వేడుకలు ప్రపంచ చరిత్రలోనే అరుదైన ఘట్టంగా అభివర్ణించారు .ప్రజలు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వం భాగస్వామ్యంతో జరుపుకున్న దశాబ్ది ఉత్సవాలు చరిత్రలోనే అపురూపమైన ఘట్టంగా మిగిలి పోతయాన్నారు. ఇటువంటి అరుదైన ఘట్టంలో అధికారుల పాత్ర శ్లాఘనీయమన్నారు. విధానాలు రూపొందించడం వరకే పాలకుల పాత్ర ఉంటుందని అమలు పర్చాల్సిన పాత్ర అధికారులదే నన్నారు. అటువంటి విధానాలు అమలు పరచడంలో ప్రభుత్వ ఉద్యోగులు రేయింబవళ్లు శ్రమించినందునే 21 రోజుల పాటు నిరంతరంగా సాగిన రాష్ట్రావతరణ దినోత్సవ వేడుకలు విజయవంతంగా సాగాయని ప్రశంసించారు. కార్యక్రమానికి ముందు పట్టణంలో భారీ ర్యాలీ తో పాటు అమరవీరుల కుటుంబాలకు సత్కారం, సహపంక్తి భోజనాలు నిర్వహించారు.అమర వీరులను స్మరిస్తూ ఏర్పాటు చేసిన ర్యాలీలో మంత్రి స్వయంగా మోటార్ సైకిల్ నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. ఎస్ వి ఇంజినీరింగ్ కళాశాల నుండి మొదలైన ర్యాలీ మెడికల్ కలశాల,కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా,పూల సెంటర్, పి ఎస్ ఆర్ సెంటర్ మీదుగా చర్చి కాంపౌండ్, ఖమ్మం రోడ్,అమ్మా గార్డెన్స్ ఎదురుగా 100 ఫీట్ల రోడ్ నుండి కుడకుడా రోడ్, కొత్త బస్ స్టాండ్, తెలంగాణ తల్లి విగ్రహం, యం జి రోడ్, శంకర్ విలాస్ సెంటర్, రైతుబజార్ మీదుగా సద్దుల చెరువు (మినీ ట్యాన్క్ బండ్)వద్ద ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం వద్దకు ర్యాలీ చేరుకుంది.అనంతరం అక్కడ అమరవీరులకు నివాళులు అర్పించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అమరవీరుల ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా అమరవీరుల కుటుంబాలకు వేదికపై ఘనంగా సత్కరించారు. కలెక్టర్ వెంకట్రావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్ రావు, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్,డిసిఎంఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా చైర్మెన్ వట్టే జానయ్య యాదవ్, మున్సిపల్ చైర్మెన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ,గ్రంధాలయ సంస్థ అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జెడ్పీవైస్ చైర్మెన్ గోపాగాని వెంకట్ నారాయణ్ గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మెన్ పుట్ట కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త అండాలు సేవలు మరువలేనివి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ-చిట్యాల

ఎర్ర జెండా తరుపున పెద్దకాపర్తి గ్రామ ఉపసర్పంచ్‌గా ఎన్నికై సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేసిన కొత్త అండాలు సేవలు మరువలేనివని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు.చిట్యాల మండలం పెద్ద కాపర్తి లో గురువారం నాడు జరిగిన కా, అండాలు సంతాప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.భూస్వాముల ప్రాబల్యం ఉన్న పెద్ద కాపర్తి లో వ్యవసాయ కూలీల సమస్యలతో పాటు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసిన మహిళా నాయకురాలు అని కొనియాడారు.పెద్దకాపర్తిలో ఎర్ర జెండా నాయకత్వాన్ని అభివృద్ధి పర్చటమే ఆమె ఆశయసాధన కోసం కృషి చేసినట్లు అని అన్నారు.వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, పార్టీ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు లడే రాములు,రుద్రారపు పెద్దులు, గ్రామశాఖ నాయకులు బుంగ పట్ల తిమ్మయ్య,సిలివేరు నర్సింహా, కొత్త మీనయ్య,లోడె విష్ణుమూర్తి, పొట్లపల్లి యాదయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సొమ్ముతో దశాబ్ది ఉత్సవాలు

- ప్రజల ఆంక్షలను నెరవేర్చడంలో విఫలం
- మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్టు ప్రభుత్వ సొమ్ముతో ముఖ్యమంత్రి కేసీఆర్ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించడం దగాకోరుతనమని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు . హైదరాబాద్ నుండి ఖమ్మం వెళ్తున్న పొంగులేటిని గురువారం స్థానిక టేకుమట్ల వద్ద ఆయన అనుచరులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారని ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. దోచుకున్న సొమ్ము ఎక్కడ ఖర్చు చేస్తే తగ్గిపోతుందోనని ధనిక రాష్ట్రమైన తెలంగాణను రూ.5లక్షల కోట్ల అప్పు చేసి ఇంకా అప్పుల పాలు చేసేందుకు ప్రభుత్వ సొమ్ముతో దశాబ్ది ఉత్సవాల నిర్వహిస్తున్నారని కేసీఆర్ పై మండిపడ్డారు. చెరువులలో నాలుగు గంపల మట్టి తీసి 26 వేల చెరువుల పునరుద్దరణ చేసిన అని గొప్పలు చెప్పున్న కేసీఆర్ ప్రభుత్వం ఆ చెరువులను నిర్మించిన పార్టీలను ఎంతగా సన్మానించాలని ప్రశ్నించారు.చౌక బారు ఎత్తుగడలతో మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఈ సారి తెలంగాణ ప్రజానీకం తిప్పి కొట్టడం ఖాయమని పేర్కొన్నారు. మాయ మాటలతో మభ్యపెడుతూ తెలంగాణ ప్రజల కష్ట సుఖాలను వదిలేసి కేవలం కేసీఆర్ కుటుంబం కోసమే తా ప (త య ం పడుతున్నారన్నారు. కష్టపడి పని చేసిన తెలంగాణ బిడ్డలకు, వారి ఆత్మ గౌరవం నిలిపేందుకు తమ టీం తరుపున కషి చేస్తామని పేర్కొన్నారు.కలలు కన్న తెలంగాణ సాధించుకోవలన్న, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ తిరిగి ప్రజలకు అండగా ఉండాలన్న సూచనలతో త్వరలో మంచి నిర్ణయం తీసుకోబోతున్నామని ఆయన స్పష్టం చేశారు. స్వాగతం పలికిన వారిలో నాయకులు పెద్దిరెడ్డి రాజా, శెనగాని రాంబాబు గౌడ్, మోదుగు నాగిరెడ్డి, నెరేళ్ల మధు, బాషాపంగు భాస్కర్,సాజిద్ తదితరులు ఉన్నారు.

రైతు బంధుకు దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ -ఆత్మకూరుఎస్

కొత్తగా పట్టాదార్ పాస్ బుక్ వచ్చిన రైతులు రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలని ఏఓ దివ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులు పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జీరాక్స్‌ను తీసుకొచ్చి వ్యవసాయ విస్తరణ అధికారికి దరఖాస్తు ఇవ్వాలని తెలిపారు.



హామీలు అమలు చేయకపోతే మరో పోరాటం..

●ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు ఎస్.రమ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఐకేపీ వీఓఏ ఉద్యోగులకు గత 44 రోజులు సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే మరో పోరాటం తప్పదని తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎస్.రమ, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వీఓఏల నల్లగొండ జిల్లా విస్తృత స్థాయి సమావేశం దొడ్డి కొమరయ్య భవన్‌లో కే.శరత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వీవోఏల న్యాయమైన డిమాండ్‌ల పరిష్కారానికి కృషి చేస్తానని, వేతనాలు పెంచుతామని, ఐడి కార్డులు,10 లక్షల ప్రమాద బీమా, 58 జీవో సవరణ ఇతర సమస్యలు యూనియన్‌తో చర్చలు జరిపి నెల రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. మాట తప్పితే మరో పోరాటం తప్పదని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

వీవోఏల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ మాట్లాడుతూ సమ్మె చేసిన వివోఏలపై సీసీలు, ఏపీఎంలు, డిపిఎంలు వివిధ పనుల పేరుతో కక్ష సాధింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. నల్లగొండ జిల్లాలో 44 రోజులపాటు మండుటెండల్ని సైతం లెక్కచేయకుండా వీరోచితమైన పోరాటం చేసిన వీవోఏలందరికీ సీఐటీయూ జిల్లా కమిటీ పోరాట అభినందనలు తెలియజేస్తుందన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే కాలంలో వీవోఏలంతా తమ హక్కుల కోసం ఐక్యమత్యంతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

చేరికలు... నూతన కమిటీ..

బీఆర్‌టీయూ సంఘం వివిధ మండలాల వీవోఏలు సీఐటీయూలో చేరారు. సమావేశ అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా సిహెచ్. లక్ష్మీనారాయణ, అధ్యక్షులుగా కె.శరత్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా చిలుముల దుర్గయ్య, కోశాధికారిగా ఎస్‌కే. సైదాబేగం, ఉపాధ్యక్షులుగా ఎం.జంగయ్య, సులోచన, ఎం.మంగమ్మ, జి.సువర్ణ, సహాయ కార్యదర్శిలుగా లలిత, పాపయ్య, అహల్య, మునినాయక్, కె.రేణుక ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, చంద్రకళ, సుమలత, శేఖర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల భవనాన్ని పూర్తిచేయాలని వినతి

నవతెలంగాణ-అడవిదేవులపల్లి



అడవిదేవులపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల భవనం త్వరగా పూర్తిచేయాలని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓ మోతిలాల్ వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ అడవి దేవులపల్లి నూతన మండల ఏర్పాటు చేసిన నూతన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల భవనం పూర్తి కాకపోవడంతో పేద, మధ్యతరగతి గిరిజన విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సొంత భవనాలు నిర్మించాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కోర్ర సైదానాయక్ పాల్గన్నారు.

ఉద్యమకారులకు సన్మానం



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామపంచాయతీలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు గ్రామ సర్పంచ్ బద్దం వరలక్ష్మి రామిరెడ్డి, ఎంపీటీసీ కొంపల్లి సైదులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎండి.యూనుస్, జేరిపోతుల రమేష్‌గౌడ్, గిన్నెల శివప్రసాద్‌చారి, పజ్జూరి నర్సిరెడ్డి, జి.శ్రీనివాస్, బైరాజ్ కుమార్, పలువురు అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-నిడమనూరు

వడ్డేరిగూడెంగ్రామంలో నెలకొన్న డ్రెయినేజీ సమస్యను వపరిష్కరుంచాలని ఉపసర్పంచ్ గొగుల యాదగిరి విన్నవించారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామస్థులతో కలిసి ఆయన ఎంపీడీఓ కే. ప్రమోద్‌కుమార్‌కు డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని వినతీ పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని బొడ్రాయి బజార్‌లో డ్రైనేజీ లేక ఇండ్ల నుండి వచ్చే మురుగు నీరు రోడ్లపై నిల్వ ఉండడంతో వ్యాధులు ప్రబలి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అదికారులు డ్రెయినేజీ వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ గోగుల నరేశ్, కుంచం మల్లయ్య, గోగుల రాజు, కుంచం మహేష్, నర్రా వెంకన్న, మల్లయ్య, కుంచం కోటయ్య నాగరాజు, నర్రా మల్లేష్ తదితులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కేతపల్లి మండలం కొప్పోలు గ్రామం నుండి వివిధ పార్టీల నాయకులు మట్టిపల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే చిరుమర్తి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కొరివి నాగరాజు, జటంగి లింగస్వామి, ఉప్పల శంకర్, జటంగి సతీష్, చలకాని రాజు, గుండాల లచ్చమ్మ, గుండాల దేవయ్య, బోలక పద్మ, చలకాని సైదులు, గుండాల లింగయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల జాను, ఉప్పల సైదులు, నంద్యాల సైది రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంప్లాయిస్ యూనియన్ స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లు ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండల ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు స్థలానికి సంబంధించిన (360 గజాల) ఒరిజినల్ డాక్యుమెంట్లు ఇవ్వాలని నాంపల్లి పంచాయతీ కార్యదర్శిని ఉద్యోగ, ఉపాధ్యాయులు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రతినిధులు గేర నర్సింహ, కత్తి కృష్ణారెడ్డి, సిలువేరు నారాయణ మాట్లాడుతూ నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లోగల ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా ఉన్న 360 గజాల స్థలంను టీచర్స్ భవనం కొరకు దాదాపు 30 సంవత్సరాల క్రితం ఉద్యోగులు, ఉపాధ్యాయులు కొనుగోలు చేసి కొంత భాగం బేస్మెంట్ కూడా నిర్మించి వదిలివేసినట్లు తెలిపారు. అనంతరం ఆ ఉద్యోగులు బదిలీపై వివిధ ప్రాంతాలకు వెళ్లడంతో ఆ స్థలాన్ని గ్రామపంచాయతీ గ్రంధాలయ నిర్మాణం నిమిత్తం 1998లో నాంపల్లి గ్రామపంచాయతీకి రాతపూర్వకంగా అప్పగించారు. అయితే అప్పటి డాక్యుమెంట్ పేపర్లను తారుమారు చేసి అక్రమార్కులు నకిలీ పత్రాలను సృష్టించి 210 గజాలను వేరే వారికి అమ్మి, మిగిలిన 150 గజాలు ఉన్నట్లుగా అంగీకార పత్రంలో ఆధారాలు ఉన్నాయి. అయితే ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి సత్తార్‌ను కలిసి 1998లో అప్పటి ఉద్యోగ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో 360 గజాలకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్ను తమకు ఇవ్వాలని రాతపూర్వకంగా కోరినట్టు తెలిపారు. నాంపల్లి మండల అసోసియేషన్ తరపున అన్ని డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడి కార్యాచరణ చేపట్టి దశల వారి పోరాటాన్ని తీసుకుంటామని అదేవిధంగా జిల్లా కలెక్టర్, పంచాయతీ అధికారి దృష్టికి తీసుకువెళ్లి తమకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యోగ ,ఉపాధ్యాయులు జంపాల అనిల్ కుమార్, విఠల్ కుమార్, సైదయ్య, కృష్ణయ్య, సతీష్ కుమార్, వెంకటయ్య, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

జయరాం తండాలో జోరుగా అభివృద్ధి పనులు

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని జయరాం తండాలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. గ్రామ పంచాయతీలో 25 లక్షలతో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణపనులు ఉపందుకున్నాయి. 14 వ ఆర్థిక సంఘం నిధులతో 20 లక్షలతో 560 మీటర్లు సీసీ రోడ్లు, 5లక్షలతో మురుగు కాలువ నిర్మాణ పనులు గురువారం ప్రారంభమయ్యాయి. సర్పంచ్ రామావత్ చీనా దీపానాయక్ పనులను పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటిసి రమావత్ శ్రీరాములు, కార్యదర్శి కుంటిగోర్ల నాగరాజు, పీఆర్ఐ వర్క్ఇన్‌స్పెక్టర్ కృష్ణ, శంకర్, శ్రీను పాల్గొన్నారు.

కుర్మేడ్ దేవాలయంలో హుండీ చోరీ

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని కుర్మేడ్ శివాలయంతో పాటు ఆంజనేయస్వామి దేవాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం రాత్రి హుండీ తాళాలు పగలగొట్టి హుండిలోని నగదును అపహరించారు. గ్రామ ప్రజలు పెద్దలు ఆలయంలోని హుండీ సంవత్సరానికి ఒకసారి లెక్కింపు చేద్దామని వెళ్ళగా గుర్తుతెలియని దుండగులు హుండీని పగలగొట్టి హుండీలోని నగదు ఆభరణాలు దొంగలించారని గ్రామస్తులు గుర్తించారు. ఈ విషయం పై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం

●నివాళులర్పించిన జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం చివరి రోజు తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి, స్థానిక శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా, మున్సిపల్ చైర్మెన్ ఎం.సైదిరెడ్డి, జిల్లా గ్రంధాలయసంస్థ చైర్మెన్



ఆర్.మల్లికార్జునరెడ్డి, తదితరులతో కలిసి క్లాక్ టవర్ సెంటర్‌లో అమరవీరుల స్థూపం, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన శ్రీకాంతాచారి విగ్రహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆ తరువాత జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అమరులకు సంతాపం తెలుపుతూ ప్రత్యేక తీర్మానం, అమరుల సంస్మరణకు రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులు అర్పించారు. జిల్లాలోని



అమరవీరుల కుటుంబాలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా తొలి, మలిదశ ఉద్యమాలలో అమరులైన వారి త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కొత్త గా ఏర్పాటైన, చిన్న రాష్ట్రం అయినా అభివృద్ధిలో చాలా ముందుందని తెలిపారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ..ఉద్యమాలు చేస్తేనే తెలంగాణ వస్తది అని కేసిఆర్ ఒక్కడిగా బయలుదేరి రాష్ట్రమంతా పర్యటించి లక్షల మందిని ప్రభావితం చేశారన్నారు. చావు అంచుల దాకా వెళ్లి తెలంగాణ ప్రకటన ఇప్పించారన్నారు. అమరుల కుటుంబాలకు వారు తెలిపిన విధంగా డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయింపు,ఇతర సమస్యలు సానుకూలంగా పరిష్కరిస్తామని చెప్పారు. జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ..9 సంవత్సరాలలో తెలంగాణలో సమూలమైన మార్పులు జరిగాయన్నారు. తెలంగాణ కోసం మన జిల్లాలో 26 మంది అమరులైనట్లు తెలిపారు. అమరులైన కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించామని, అదేవిధంగా 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. అమరులను స్మరించుకునేందుకు ఈరోజు విశేష సమావేశం జిల్లా పరిషత్, మున్సిపల్ గ్రామపంచాయతీ లలో ఏర్పాటుచేసి ప్రత్యేక తీర్మానం చేసినట్లు తెలిపారు. అమరుల కుటుంబాలకు చెందిన వారిని శాలువా, మోమెంటొలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముందు జెడ్పీ నుండి గడియారం చౌరస్తా వద్ద గల అమరవీరుల స్థూపం వరకు నిర్వహించిన ర్యాలీని జడ్పీ చైర్మెన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ ఆర్.మల్లికార్జునరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మెన్ ఇరిగి పెద్దులు, అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా, జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి, జిల్లా అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల కళాశాలలో...

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో పదవ రోజు తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం, ముగింపు కార్యక్రమంలో భాగంగా ఉదయం 9 గంటలకు జాతీయజెండాను ఎగురవేసి తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ డాక్టర్ అక్కెనపల్లి మీనయ్య ముఖ్యఅతిథిగా హాజరై తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం గురించి అమరవీరుల గురించి విద్యార్థులకు తెలియజేశారు. పది రోజులలో కళాశాలలో నిర్వహించిన సాంస్కృతిక పోటీలలో



గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కళాశాల అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం, విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ షేక్ సుల్తానా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమరుల ఆశయం సాధించడం ప్రభుత్వం లక్ష్యం : ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణలో అమరుల ఆశయం- స్వపరిపాలన లక్ష్యాన్ని సాధించడం ప్రభుత్వం లక్ష్యమని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరవీరులకు ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సుపరిపాలన ఫలాలను సమస్త సమాజానికి అందించి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరాం, మున్సిపల్ చైర్మెన్ అల్లంపల్లి నర్సింహ, ఎంపీపీలు మాధవరం సునీత జనార్ధన్‌రావు, వంగల ప్రతాప్‌రెడ్డి, జడ్పీటీసీలు కేతవత్ బాలు, మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, ఎంపీడీవో శర్మ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్విటి, వైస్ చైర్మెన్



రహత్ అలీ, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో అమరవీరుల స్థూపానికి స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నివాళులర్పించారు. అనంతరం స్థానిక సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో విద్యుత్ శాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను, ప్రింటు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జెడ్పిటిసిలు మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, తరాల



బలరాం, పున్న లక్ష్మి జగన్మోహన్, సుంకరి ధనమ్మ యాదగిరి, బొప్పరి స్వర్ణలత సురేష్, ఎంపీపీలు కన్నెబోయిన జ్యోతి బలరాం, కొలను సునిత వెంకటేష్, సూది రెడ్డి నరేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : చండూరు మున్సిపల్ కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరుల సంస్మరణ కార్యక్రమంలో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పాల్గొని అమరవీరుల స్థూపానికి, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అనంతరం మున్సిపల్ అధికారులు కౌన్సిలర్లతో సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, వైస్ చైర్మెన్ దోటి సుజాత వెంకటేష్, కమిషనర్ ముజాయిద్దీన్, కౌన్సిలర్లు, పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మర్రిగూడ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మర్రిగూడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అమరవీరుల సంస్కరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి, వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జే. వెంకటేశ్వరరావు, ఎంపీఓ ఝాన్సీ, పిఎసిఎస్ చైర్మెన్ పందుల యాదయ్యగౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు,



పాల్గొన్నారు.

నాంపల్లి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం నాంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతా తెలంగాణ కోసం పోరాడి అమరులైన అమరవీరులకు నివాళలర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎందరో అమరుల ప్రాణ త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం అని వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే.శేషుకుమార్, ఎంపీటీసీ బెక్కం రమేష్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కే.అబ్బాస్, సర్పంచ్ బల్గూరి విష్ణు, వీ.సపవత్ సర్దార్, సంఘం గణేష్, గంజి సంజీవ, ఎదుళ్ల యాదగిరి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలో...

అమరవీరుల త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్రమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నాంపల్లి పిఎసిఎస్ డైరెక్టర్ కుంభం కృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం నాంపల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాలెంక గురుపాదం, పంచాయతీ కార్యదర్శి సత్తార్, వార్డు సభ్యులు పెద్దిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, గుండెబోయిన



సత్తయ్య, నేర్ల కంటి అశోక్, ఉడుత శ్రీను, ఉడుత వెంకటయ్య, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, ఐకెపి సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలగిరిసాగర్ : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరవీరుల దినోత్సవం మండల బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. తెలంగాణ తొలి అమరవీరుడు శ్రీకాంతచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగామండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పిడిగం నాగయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ బూడిద హరికృష్ణ, మండల రైతు అధ్యక్షులు పగడాల పెద్దిరాజు, మండల యువజన అధ్యక్షులు జటావత్ రమేష్ నాయక్, జాల్ తండా సర్పంచ్ స్వామినాయక్, తిమ్మాయిపాలెం సర్పంచ్ పాండునాయక్, చింతలపాలెం ఎంపీటీసీ కాశయ్య, పంగవానికుంట ఎంపిటిసి పుర్లగోండా వెంకటయ్య, గుండాల కృష్ణ యాదవ్, సీత నాయక్, చిన్న నాయక్, బిక్ష నాయక్, తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : ఆంధ్ర పాలకుల వివక్ష ఆత్మ అభిమానం చంపుకోలేక తెలంగాణ ఉద్యమంలో స్వరాష్ట్రంకై బలిదానాలు చేసిన అమరుల త్యాగ ఫలితమే నేడు తెలంగాణ స్వరాష్ట్రం అని ఎంపీపీ



సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం నిర్వహించిన అమరవీరుల దినోత్సవం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమావేశంలో దశాబ్ది కాలంలో తెలంగాణ సాధించిన ప్రగతిపై ప్రజా ప్రతినిధులు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుండగోని యాదగిరిగౌడ్, డిప్యూటీ తాసిల్దార్ మురళీమోహన్, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఎంజీయూలో...

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో, తెలంగాణ అమరులకు ఘనంగా నివాళులర్పించారు. ఉపకులపతి ఆచార్య చొల్లేటి గోపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపకులపతి గోపాల్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ ఆచార్య అల్వాల రవి, డాక్టర్ వై. ప్రశాంతి, డాక్టర్ మద్దిలేటి, డాక్టర్ ప్రేమ్సాగర్, ఆచార్య రేఖ, డాక్టర్ అరుణప్రియ, డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, డాక్టర్ శ్యాంసుందర్, డాక్టర్ కిరణ్, డాక్టర్ బిక్షమయ్య, సంధ్యారాణి, డాక్టర్ లక్ష్మీప్రభ, డాక్టర్



రామకృష్ణ, దండా రవీందర్‌రెడ్డి, డాక్టర్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది అవతరణ దినోత్సవాల సందర్భంగా గురువారం స్థానిక మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమరవీరుల స్థూపంకు పూలమాలలతో అలంకరించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్ దుర్గారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది



ఉత్సావాల సందర్భంగా దామరచర్ల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అమర వీరులకు గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమర విరుడైన శ్రీకాంతాచారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నందిని, జెడ్పిటిటిసి లలిత హాథీరామ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వీరకోటిరెడ్డి, ఎంపిడిఓ జానయ్య, ఈవోఆర్డీ మెషిన్, ఎంపీటీసీ బాల లక్ష్మీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



శివగంగా లిఫ్ట్ పరిశీలించిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-చింతలపాలెం



శివగంగా లిఫ్ట్ పనులని జెడ్పీటీసీ చింతరెడ్డి చంద్రకళ సైదిరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న శివగంగా లిఫ్టును జులై 15 తారీకు నీళ్ల విడుదల చేస్తారని అధికారులు వారికి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్తమద్ది వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ పి.శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్‌కే. మతిన్, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు రాంకోటిరెడ్డి, మాజీ ఎంపీటీసీ అమరబోయిన శ్రీనివాస్ యాదవ్, తన్నీరు శ్రీను, కొండలు, పేరుపొంగు శ్రీను, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాల సంఘం చైర్మెన్ ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-నాగారం



మండలంలోని ఈటూరు గ్రామంలో మదర్ డైరీ ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మెన్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన కన్నెబోయిన మహేష్ ఏకగ్రీవంగా రెండవ పర్యాయం ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా గదగూటి గణేష్ బూర్గుల సైదులు గండమల్ల ఏసోబు కొమ్ము సునీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా మాజీ చైర్మన్ గంట సోమిరెడ్డి వ్యవహరించారు. ఎన్నికైన మహేష్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన పాడి రైతులకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు.

నాటి అమరుల త్యాగఫలితమే నేటి తెలంగాణ

•మంత్రి జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-పెన్‌పహాడ్

నాటి అమరుల త్యాగఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని దోసపహడ్ గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర సాధనలో అమరుడైన గ్రామానికి చెందిన కొండేటి వేణుగోపాలరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా చావుతోనైనా రాష్ట్ర రావాలని, సోనియా కళ్ళు తెరవాలని లేఖ రాసి మరణించిన వేణుగోపాలరెడ్డిని స్మరించుకోవడం గర్వంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఆనాటి రాష్ట్ర విభజన లక్ష్యాలు, కలలను సాకారం చేసుకుంటున్నామని, అదే అమరుల మరణానికి మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంగరి సుధాకర్, రాష్ట్ర ఉన్నత విద్యా



మండలి సభ్యులు ఒంటెద్దు నర్సింహారెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎంపీపీ నెమ్మాది భిక్షం, పిఎసిఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, సర్పంచ్ చెన్ను శ్రీనివాసరెడ్డి, బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు మారిపెద్ది శ్రీనివాస్, మామిడి అంజయ్య, మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఉద్యమకారులను ఎన్నడూ మర్చిపోదు

ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడరూరల్ : తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులను ఎన్నడూ మర్చిపోదని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ నందు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరవీరులకు ఎమ్మెల్యే నివాళులర్పించారు. అనంతరం 200 మంది తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దశాబ్ది వేడుకల్లో అమరవీరులను స్మరించుకోవడం గొప్ప అవకాశంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు సీతారాంరెడ్డి, మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, విశ్వేశ్వరరావు, కడారి వెంకటయ్య, కస్తూరి నర్సయ్య, సట్టు నాగేశ్వరరావు,



వెంకటేశ్వర్లు, డాక్టర్ దశరథ, కందుల మధు, శాంత, చుండూరు ఉపేంద్ర, మైనంపాటి ప్రభాకర్‌రెడ్డి, ఎలక కవిత, పిట్టల భాగ్యమ్మ మున్సిపల్ వైస్ చైర్మెన్ వెంపటి పద్మ మధుసూదన్, పట్టణ పార్టీ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, నాయకులు బుర్ర పుల్లారెడ్డి, పట్టణ కౌన్సిలర్లు కల్లూరి పద్మజ, కందుల చంద్రశేఖర్, కోట మధు, షఫీ, మేదర లలిత, పాప్సం సభ్యులు డాక్టర్ బ్రహ్మం, నాయకులు దేవమణి, గంధం పాండు, సంపేట ఉపేందర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో...

అమరుల త్యాగాలు మరువలేనివి అని ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించి ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు చింతా కవితా రాదారెడ్డి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ చింతా కవితా రాదారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ శ్రీ, ఎంపీవో తుమ్మల నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ ఏఈ రాము, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం : తెలంగాణ అమరవీరుల త్యాగాలు మరవలేనివని ఎంపీపీ కే.వెంకటరెడ్డి అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం అమరుల సంస్మరణ సందర్భంగా అమరులకు 2 నిమిషాలు మౌనం పాటించి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసరావు, ఎంపిటిసిలు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నాగారం : తెలంగాణ అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ గుర్తుంచుకోవాలని మండల ఎంపీపీ కురం మనీ వెంకన్న అన్నారు. గురువారం నాగారం మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరుల సంస్కరణ సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ.శోభారాణి, ఎంపీఓ శ్రీనివాస్, ఈసీ ముక్కంటి, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, కంప్యూటర్ ఆపరేటర్ సిహెచ్.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరవీరులను సంస్మరించుకుంటూ పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించి అమరవీరులకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శానంపూడి సైదిరెడ్డి ఆదేశం మేరకు నివాళులర్పించారు. అనంతరం టౌన్ హాల్లో జరిగిన కార్యక్రమాలు అమరవీరులు సోమగాని భరత్, నందిగామ అంజయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథరెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గెల్లి అర్చన రవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, డాక్టర్ కెఎల్ఎన్ రెడ్డి, అట్లూరి హరిబాబు, పిచ్చయ్య, సోమగాని ప్రదీప్ , కౌన్సిలర్లు కొమ్ము శ్రీను, దొంగరి మంగమ్మ, ములకలపల్లి రాం, గోపి, కుంట ఉపేంద్ర , వీర్లపాటి గాయత్రి భాస్కర్, దొంతిరెడ్డి నవీన్‌రెడ్డి, కోలపూడి దయాకర్, కందుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : ఆత్మ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రంలో



ఉద్యమ నేత కేసీఆర్ సర్కారు అమరుల కుటుంబాలకు అడుగడుగున అండగా నిలుస్తూ భరోసా కల్పిస్తుందని ఎంపీపీ గుండగాని కవితా రాములుగౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ మేరకు రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరుల కుటుంబాలను రాష్ట్రం రెండేళ్లలోని అక్కున చేర్చుకొని, అమరుల కుటుంబానికి 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేసి, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించిందన్నారు. అనంతరం ఎంపీడీవో భీమ్ సింగ్ నాయక్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం తీర్మానం సభ్యులందరికీ వినిపించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, దశరథ, టెక్నికల్ అసిస్టెంట్ సురేష్ ,ఎంపీటీసీలు వీరసోములు,మంగతి,నరేష్, సృజన, వివిధ శాఖల అధికారులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన



అమరవీరులను స్మరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నేడు తలపెట్టిన అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేరేడుచర్ల మున్సిపాల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన అమరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని చైర్మెన్ చందమల్ల జయ బాబు అధ్యక్షతన పురపాలక సంఘ కార్యాలయం నందు సాధారణ సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించి, తమ ప్రాణాలను అర్పించిన అమరుల కోసం మౌనం పాటించి, అమరుల త్యాగాలను గుర్తు చేస్తూ తీర్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ చల్లా శ్రీలత రెడ్డీ, కమిషనర్ జి శ్రీనివాస్ రెడ్డి కౌన్సిలర్లు కొనతం వెంకటరెడ్డి రనపంగా నాగయ్య ఎస్కే షహనాజ్ ,ఎస్.కె బాషా అలక సరిత, తాలూరి సాయిరాం, కొదమగుండ్ల సరిత భానోత్ లలిత, నూకల సుగుణ, బచ్చలకూరి ప్రకాష్, బైరెడ్డి జితేందర్ రెడ్డి ,వేమూరి నాగమణి ,కుంకు సులోచన కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.

ఫొటో పెట్టాలి..

చివ్వేంల :అమరుల త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఎంపీపీ ధరావత్ కుమారి బాబు నాయక్ అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల ముగింపు సందర్భంగా చివ్వేంల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో అమరవీరుల చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించిన అమరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన అమరవీరుల త్యాగాలకు మరువకూడదన్నారు.. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగారావు, ఎంపీడీఓ లక్ష్మి, ఎంపీవో గోపి,ఎంపీటీసీ సుశీల,బిఆర్ఎస్ నాయకులు బాబు నాయక్, గోవిందరెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

తిరుమలగిరి: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు రోజైన గురువారం తెలంగాణ అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా తిరుమలగిరి పురపాలక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరులకు ఘన నివాళి అర్పించిన తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మన్ పోతరాజు రజిని రాజశేఖర్, వైస్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, వార్డ్ కౌన్సిలర్లు జ్యోతి నరోత్తం రెడ్డి, పత్తేపురం సరిత, కుదురుపాక శ్రీలత, గిలకత్తుల ప్రియాలత ,ఏమోజు రవీందర్ మహమ్మద్ షకీల్,తిరుమలగిరి మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కందుకూరి బాబు , సందీప్ నేత, నాని, వీరేష్ మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.




ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవరచుకోవాలి

•మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవరచుకోవాలని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని మాచారం ఆవాసం గుడిబండ తండాలో గురువారం నిర్వహించిన నాభిశిల 16 రోజుల సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బొడ్రాయికి జలాభిషేకం నిర్వహించారు. అనంతరం మండలంలోని న్యూ బంజారాహిల్స్ తండాలోని ధరావత్ అంజినాయక్ రజితల కుమార్తె చిన్నారి ప్రథమ జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ఎంపీపీ నెమ్మది భిక్షం, పిఎసిఎస్ చైర్మెన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మామిడి అంజయ్య, ముదిరెడ్డి రంగారెడ్డి, ఎంపీటీసీ నాగునాయక్, సర్పంచ్ సైదమ్మ బొబ్బయ్య, ఉపసర్పంచ్ నాగయ్య, భూక్య చిత్తరంజన్, నరేందర్, రాము, భూక్యా సురేష్, జాను, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-మఠంపల్లి

ఆర్ఎంపీ, పీఎంపీల సమస్యల పరిష్కరనికి కృషి చేస్తానని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం మఠంపల్లి మండల ఆర్ఎంపి, పిఎంపి రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ వైద్యులు హుజూర్‌నగర్ ఎమ్మెల్యేను క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష,కార్యదర్శి శంషుద్దీన్, పిడమర్తి నాగయ్య, మండల సలహాదారుడు వెంకటేశ్వర్లు, కోశాధికారి రహీం, బాల్ సింగ్, సత్యంచారి, హిమావళి అంజయ్య చెన్నయ్య సుభాని, బడేసా ఇస్మాయిల్, రషీద్, జయరాజు, కాంతారావు, ప్రసాద్ ,రామకృష్ణ, నాని, జానీ తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు దరఖాస్తుల సేకరణ

నవతెలంగాణ-చిలుకూరు

రైతుబంధు దరఖాస్తుదారులు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాబోవు వానాకాలం పంటకుగాను 2023కు సంబంధించి పెట్టుబడి సహాయం కింద రైతులు ఎకరానికి 5వేల రూపాయల చొప్పున ఇచ్చే రైతు బంధు పథకానికి అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నూతనంగా పాస్ పుస్తకాలు పొందిన రైతులు వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించి పలు ధ్రువపత్రాలను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీధర్, శిరీష , నాగ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఓటర్లు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-నాగారం

నూతన ఓట్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు ఇంటింటి సర్వేలో నమోదు చేసుకోవాలని తహసీల్దార్ హరిచంద్ర ప్రసాద్ అన్నారు. గురువారం నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో బూత్ నెంబర్ 274 లో ఇంటింటి సర్వే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఓట్లను కలిగి ఉన్న ఓటర్లు తప్పు ఒప్పులను సరిచూసుకోని సవరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ పి.అశోక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండ ఎర్రజెండా

నవతెలంగాణ- తిరుమలగిరి



పేద ప్రజలకు అండ ఎర్రజెండాఅని, పేద ప్రజలకు ఇంటి స్థలాలు ఇచ్చేంతవరకు పేదల వెంట ఉంటామని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అన్నారు. మండలం వెలిశాల గ్రామంలో గత తెలుగు దేశ ప్రభుత్వం పేదల కోసం కొన్న ఇంటి స్థలాలను పేదలకు పంచాలని సిపిఎం పార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పేదల హత్య స్థలంలో ఎర్రజెండాలు పార్టీ నివాసం ఏర్పరచుకున్నారని పేదల గుడిసెలు తొలగించి పేదలపై అక్రమ కేసులు పెట్టడం సరైనది కాదన్నారు. గురువారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. వెలిశాల గ్రామంలో సర్వేనెంబర్ 146 నాలుగు ఎకరాల భూముల్లో పేదలకు ఈ భూమిని పంచుతామని స్థానిక శాసనసభ్యులు గాదరి కిషోర్ రాష్ట్ర మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో శిలాఫలకం నాటి నేటికీ ఏడున్నరేండ్లు కావస్తున్నా ఇప్పటివరకు పేదలకు పంచకపోవడం శోచనీయమన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానం తక్షణమే అమలు పరచాలని లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఆ భూమిపై పేదలు గుడిసెలు ఏపిస్తామని హెచ్చరించారు. పేదలపై పెట్టిన కేసులు తక్షణమే ఉపసంహరించుకోవాలి, అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు కడారి లింగయ్య, ఆ పార్టీ శాఖ కార్యదర్శి దుపట్టి రాములు, గుడిసె నిర్వహిస్తున్న పోరాట కమిటీ నాయకులు చిత్తలూరు సోమయ్య, పల్లె బొడ్డు హనుమంతు, దూపటి శంకరయ్య, పాల బిందెల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ హత్యకు కుట్ర

•50 లక్షలకు సుపారీ, అడ్వాన్స్‌గా 17.5 లక్షలు

•కుట్రలో మరో ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలో ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్‌ను హత్య చేయించటానికి మరో ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్‌తో పాటు మరికొందరు 50 లక్షల సుపారీ ఇచ్చి డీసీఎంతో గుద్ది చంపేలా ప్లాన్ చేసుకున్న సంఘటన పట్టణంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..చిలుకూరు మండలం కట్టకొమ్ముగూడెం గ్రామంలోని గేట్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ కాంతారావుపై దాదాపు ఒక వారం నుండి రెక్కీ నిర్వహించిన తర్వాత ఈ నెల 19 న మునగాల మండలం మొద్దుల చెరువు స్టేజి సమీపంలో సూర్యాపేట నుండి కారులో వస్తున్న బుద్దె కాంతారావును సుపారీ తీసుకున్న వ్యక్తులు డీసీఎంతో కారును ఢీ కొట్టాలని చూడగా విఫలం అవ్వడంతో అదే రోజు రాత్రి మరోసారి బాబునగర్ వద్ద ప్రయత్నించి విఫలమయ్యారు. దీనితో నిందితులను స్థానికులతో కలసి పట్టుకున్న కాంతారావు పట్టాణ పోలీసులకు అప్పగించి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మొత్తం 12 మందిని నిందితులుగా పేర్కొన్నారు. వారిలో ఏడుగురిని మామిళ్ళగడ్డ గ్రామానికి చెందిన కోర్ర రామ్‌కుమార్, చివ్వెంలా మండలం వల్లభాపురం గ్రామానికి చెందిన బైరు వెంకటేశ్వర్లు అనే ఇద్దరు డ్రైవర్లు, సూర్యాపేట మండలం శాంతినగర్‌కు చెందిన పెండ్ర రాము, చిలుకూరు మండలం పోలేనిగూడెం గ్రామానికి చెందిన బాధె లింగయ్య, సూర్యాపేటకు చెందిన తొగరు శ్రీనివాస్‌రావు, కేతేపల్లి మండలం చీకటిగూడెం బుద్దే రామ్మూర్తి, కోదాడకు చెందిన కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ నీల సత్యనారాయణ అదుపులో ఉండగా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. చందా కోటేష్, పోకల శ్రీనివాసరావు, బాదె రాజారావు, బాదె ఆంజనేయులు, గన్న నాగేశ్వరరావులు పరారీలో ఉన్నారు. వీరిలో ప్రభుత్వ ఉద్యోగి కూడా ఉన్నట్లు సమాచారం. వీరి వద్ద నుండి 5 లక్షల రూపాయల డబ్బులు, ఒక డిసిఎం వ్యాన్ స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. వీరిపై 120బీ, 307 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

ఓటర్ జాబితాలో అవకతవకలను సరిచేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



ఓటర్ లిస్టులో నెలకొన్న అవకతవకలను సవరించి రాబోయే ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు, రాష్ట్ర మాజీ కార్యదర్శి, కాపుగల్లు పిఎసిఎస్ చైర్మెన్ నంబూరి సూర్యం అన్నారు. గురువారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో పట్టణా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో శ్రీనివాస్ శర్మకు టీడీపీ శ్రేణులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. చనిపోయిన వారి పేర్లను ఓటర్ జాబితా నుండి తొలగించడంతో పాటు పట్టణాల్లో ఉంటూ గ్రామాల్లో ఓటు ఉన్న వారికి గ్రామాల్లో ఉంటూ పట్టణాల్లో ఓటు ఉన్న వారిని గుర్తించి జాబితా నుండి తొలగించే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఉప్పుగండ్ల సరోజ, మాజీ రైతు సంఘం అధ్యక్షుడు ఉన్న హనుమంతరావు, రాష్ట్ర టిఎస్ఎస్ఎఫ్ ఆర్గనైజర్ సెక్రెటరీ నాగరాజు, అనంతగిరి మండల ఉపాధ్యక్షుడు సోమపంగు సమదేవ్, కోదాడ రేవంత్‌రెడ్డి, టిఎస్ఎస్ఎఫ్ నాయకుడు పుల్లారావు, ముంద్రారవి, సజ్జారామెహన్‌రావు, కొత్తారాంబాబు, బొర్రా హనుమంతరావు, వనపర్తి నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం మార్గదర్శకాలు సవరించాలి

•తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-సూర్యాపేట



గృహలక్ష్మి పథకం పేరిట ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలు కంటి తుడుపు చర్యగా ఉన్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు ఆరోపించారు. గురువారం స్థానిక గృహ కార్మిక యూనియన్ జిల్లా కార్యాలయంలో జరిగిన గృహ కార్మికుల జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత తొమ్మిదేండ్లుగా లక్షలాదిమంది పేద ప్రజలు ఈ పథకం కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం తీసుకువచ్చిన మార్గదర్శకాలు వాస్తవానికి దగ్గరగా లేవని వాస్తవాలు పరిశీలించి మార్గదర్శకాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో లక్షలాది మంది పేద ప్రజలు ఇంటి కోసం ఎదురు చూస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికీ కేవలం 3000 ఇల్లు మాత్రమే కేటాయించడం దారుణమన్నారు. ఈ ఇండ్లు అవి ఏ మూలకు సరిపోవని గ్రామానికి రెండు, మూడు ఇండ్ల కంటే ఎక్కువ వచ్చే పరిస్థితి లేదని ఇల్లు కావాలని ఈ రాష్ట్రంలో ఒక లక్షలాది మంది ప్రజలు అడుగుతుంటే ప్రభుత్వం పదుల సంఖ్యలో ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. ఫుడ్ సెక్యూరిటీ కార్డు కలిగిన ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకం కింద ప్రతి ఇంటి నిర్మాణానికి కేవలం 3 లక్షల రూపాయలు ఇస్తామనడం సరికాదని అవి ఇంటి నిర్మాణానికి ఏ మాత్రం సరిపోవు అన్నారు. పెరిగిన లేబర్ ఖర్చులు, స్టీల్, సిమెంటు గృహ వినియోగ వనిముట్లు వస్తువుల ధరలు ఆకాశాన్ని ఉంటాయని ప్రభుత్వం ఇచ్చే మూడు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి సరిపోవు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకువచ్చి కేంద్రం 10 లక్షలు ఇంటి నిర్మాణానికి విచ్చే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. రాష్ట్రంలో లక్షలాదిగా గృహ కార్మికులు ఉన్నారని వారికి ప్రభుత్వం గృహలక్ష్మి పథకంలో భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో గృహ కార్మిక యూనియన్ జిల్లా కోఆర్డినేటర్ అనసూర్య, నాయకురాలు అరుణ ,కవిత, వెంకటమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

లక్షలోపు రుణమాఫీని వెంటనే అమలు చేయాలి

నవతెలంగాణ-చిలుకూరు

లక్ష లోపు రుణమాఫీని వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జే.నరసింహారావు అన్నారు. గురువారం మండలంలోని బేతవోలు గ్రామంలో జరిగిన రైతు మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 2018లో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు లక్షలోపు రుణమాఫీ చేస్తానని నేటి వరకు అమలు చేయడంలో



విఫలమైనారన్నారు వెంటనే అమలు చేసి రైతులను ఆదుకోవాలని సూచించారు. రైతులకు కొత్త రుణాలు రాక పాత రుణాలు తీరక రాబోవు వానాకాలపు పంటలకు పెట్టుబడి సహాయంగా ఎటువంటి రుణాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. రైతులకు ఉచితంగా ఎరువులు విత్తనాలు సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాగాటి చిన్న రాములు, రైతు సంఘం మండల



అధ్యక్షులు ఎగ్గడి లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు, బత్తిని వెంకటయ్య, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు బీ.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయాలి...

రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు

కోదాడరూరల్ : రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయాలి అని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి చేసి మాట్లాడారు. అనంతరం తాసిల్దార్ శ్రీనివాస శర్మకు మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ వీరయ్య సంగమయ్య, కిషోర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నవోదయ పరీక్షలో గ్రీన్ వుడ్ పాఠశాలకు ఉత్తమ ఫలితాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యార్థులు నవోదయ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల చైర్మెన్ తుమ్మ సరిత మారెడ్డి గురువారం విలేకరులకు తెలిపారు. తమ పాఠశాలలో పాఠ్యాంశాలతోపాటు నవోదయ పరీక్షలకు ప్రత్యేక శిక్షణను ఇస్తున్నట్లు ఆమె చెప్పారు. తమ పాఠశాల విద్యార్థులు మారంరెడ్డి సుహాస్‌రెడ్డి, ఐతగాని నందనలను నవోదయ పరీక్షలు ఉత్తమ ఫలితాలు సాధించినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో కారస్పాండెంట్ ఏవి.కృష్ణారావు, ప్రిన్సిపాల్ రాజారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిటపట చినుకులు..

- చల్లబడ్డ ఆకాశం
- పక్షం రోజులు వెనుకకు పోయిన సాగు

నవతెలంగాణ- భువనగిరి

వర్షాలు లేక రైతన్నలు కండ్లు మొగులు మీదికి కల్లారపకుండా చూశారు. ఎట్టకేలకు యాదాద్రి భువనగిరి జిల్లాలో బుధ, గురువారం చిటపట చినుకుల వర్షం కురిసింది. ఆకాశం చల్లబడ్డది. రైతు సాగుకు సిద్ధమయ్యాడు. పక్షం రోజులుగా కాలం వెనుకకు పోయిన నారు వెయ్యడానికి రైతు సిద్ధమయ్యాడు. విత్తనాల షాపులు రైతులతో కిటకిటలాడుతున్నాయి .యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధానంగా వ్యవసాయక జిల్లా రాష్ట్ర ప్రభుత్వం గతంలో పండించిన దాన్యం కొనుగోలు నిర్లక్ష్యంతో నత్త నడక నడిచింది. దున్నకాలు ప్రారంభించారు.



జిల్లాలో నిషేధించిన పత్తి విత్తనాలు

యాదాద్రి భువనగిరి జిల్లాలో పలు గ్రామాలలో కొందరు వ్యక్తులు నాణ్యమైన విత్తనాలు అంటూ ప్రభుత్వం నిషేధించిన హెచ్ డి పత్తి విత్తనాలను అమ్ముతున్నారు. దీనిపై వ్యవసాయ అధికారులు దృష్టి సారించిన వారికి అంతు దొరకకుండా అమ్మకాలు చేస్తున్నారు. వారు ఇటీవల చేసిన దాడులలో ఆలేరులో 9 కిలోల నిషేధించిన పత్తి విత్తనాలు, చౌటుప్పల్ మండలంలో 22 క్వింటల్ హెచ్‌డీ పత్తి విత్తనాలు లభించాయి. వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకున్నారు.

అటకెక్కిన భూస్వార పరీక్షలు

జిల్లాలో భూసార పరీక్షలు 2018 నుండి నిర్వహించడం లేదు భూసార పరీక్షల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో జిల్లాలో పరీక్షలు నిర్వహించడం లేదు జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ గంజిలో ల్యాబ్ ఉన్నప్పటికీ రసాయన మూలకాలు లేకపోవడంతో భూసార పరీక్షలు నిర్వహించడం లేదు గతంలో ప్రతి సంవత్సరం గ్రామాలలో శాంపిల్స్ సేకరించి రైతులకు పలు సూచనలు చేసేవారు ప్రభుత్వం వ్యవసాయ అధికారులకు భూసార పరీక్షలు ప్రభుత్వం సూచన మేరకు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసేది తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూసార పరీక్షలు నిర్వహించడం లేదు వెంటనే నిర్వహించడాన్ని రైతులు కోరుతున్నారు. గత సీజన్లో జిల్లాలో 4లక్షలా 50 వేల ఎకరాల్లో వరి, పత్తి ఇతర పంటలను వేశారు. ఈ వానాకాలంలో 4లక్షలా 55 ఎకరాలలో సాగు అయ్యే అవకాశముంది.

షాపుల వద్ద కంపెనీల ప్రచారకర్తలు

విత్తనాలు, ఫెర్టిలైజర్ షాపుల వద్ద షాపు యజమానులతో పాటు వివిధ కంపెనీలకు చెందిన వారి ఏజెంట్లు అక్కడనే ఉంటూ తమ కంపెనీకి చెందినవి కొనుగోలు చేయాలని రైతులపై ఒత్తిడి చేస్తున్నారు. ఇక్కడి నేలకు ఏ విధమైన వరి ధాన్యం అవసరం ఉందన్న విషయంపక్కనపెట్టి ఎవరికీ వారు తమ కంపెనీ మంచిది అంటూ కొనుగోలు చేయాలని రైతులను కోరుతున్నారు. హైబ్రిడ్ రకం ఒక కర్ర కొనుగోలు చేయాలని కొందరు, రెండు కర్రల ధాన్య విత్తనాలను కొనుగోలు చేయాలని మరికొందరు కోరుతున్నారు. ప్రభుత్వం ధాన్యం అమ్మకాలపై రైతులు నష్టపోకుండా ధర నిర్ణయించాలని కోరుతున్నారు.

ఆరుతడి పంటలను వేయండి

జిల్లా వ్యవసాయ అధికారి కే అనురాధ

ప్రభుత్వ సూచనల మేరకు రైతులు జిల్లాలో ఆరుతడి పంటలు ముఖ్యంగా కంది పత్తి పంటలు వేయాలి. చిరుధాన్యాలకు నేడు మార్కెట్లో అధిక ధర లభిస్తుంది.

దశాబ్ది ఉత్సవాల పై విమర్శలు చేయడం అర్థరహితం



నవతెలంగాణ -ఆలేరుటౌన్

కొట్లాడి సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమా స్మృతులను గుర్తు చేసుకుంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తుంటే కాంగ్రెస్ పార్టీ విమర్శలు చేయడం అర్థరహితమని మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం అన్నారు.గురువారం ఆలేరు పట్టణంలో గెస్ట్ హౌస్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చెప్పుకుంటే నిరసన తెలియజేయడం సిగ్గుచేటుగా ఉందన్నారు. కాంగ్రెస్ కండ్లులేని కబోదుల్లా మాట్లాడుతున్నారని అన్నారు. ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సీఎం రిలీఫ్ ఫండ్, ఆపదలో ఉన్నవారికి ఎల్ఓసిలు ఇప్పించి నిరంతరం ఆలేరు అభివృద్ధికి పాటుపడుతున్న వారిని విమర్శించడం తగదని హెచ్చరించారు. పుట్టుకనుంచి చావు వరకు తెలంగాణ సమాజానికి ప్రతి అవసరంలోనూ తోడుగా ఉంటూ సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు చేసిన ఘనత కేసిఆర్ గారికే దక్కుతుందని కితాబు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ బాలస్వామి, కౌన్సిలర్ బేతి రాములు, కందుల శ్రీకాంత్, చింతకింది మురళి, పాసికంటి శ్రీనివాస్, జూకంటి ఉప్పలయ్య, చిమ్మి శివమల్లు, ప్రధాన కార్యదర్శులు పత్తి వెంకటేష్, కుండే సంపత్, దయ్యాల సంపత్, యూత్ అధ్యక్షులు పూల శ్రావణ్, జూకంటి వెంకటేష్ , ఆలేటి అనిల్ ,బింగి గణేష్, వెండి ఫయాజ్, ఎండి మహమ్మద్, కటకం బాలరాజు, అందే భరత్, కాసుల బాధ బన్నీ, సోను, మార్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలు ఎవరి లబ్ది కోసం

- డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ- భువనగిరి



దశాబ్దిఉత్సవాలు ఎవరి లబ్దికోసమని డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ కార్నర్ వద్ద పదితలల దశాబ్దిదగా నిరసన దిష్టిబొమ్మను దహనం చేశారు. నల్ల కండువాలు వేసుకొని పాలకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు .ముందుగా అమరవీరుల స్తూపం వద్ద కాంగ్రెస్ శ్రేణులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుంభ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసినందుక, విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌మెంట్ ఇచ్చినందుక, దళితులకు మూడెకరాల భూమి పంచినందుకా ఎందుకని దశాబ్ది ఉత్సవాలు నిర్వహించాలని ప్రశ్నించారు. ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు అకాల వర్షాల వల్ల తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో బస్వాపురం ప్రాజెక్టు పూర్తి కాలేదన్నారు. బునాది గాని ,ధర్మారెడ్డి కాల్వల పరిస్థితి అదే విధంగా ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీసుకుంట్ల సత్యనారాయణ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కుడుదుల నగేష్ సరిత బోళ్ల శ్రీనివాస్, పాశం సత్తిరెడ్డి, తడక వెంకటేశం, కోట పెద్ద స్వామి, కుక్క దూగు సోమయ్య ఎండి.మజార్, అంగడి నాగరాజ్, చిక్కుల వెంకటేశం, సత్తిరెడ్డి, బర్రె నరేష్, మంగ ప్రవీణ్, ఎండి.అవేజ్ చిస్తీ, ఎండి ఆబిద్ అలీ, బెండ శ్రీకాంత్, దొనకొండ రాములు, వనిత, బాలరాజ్, శ్రీలత, బెండ లాల్ రాజ్ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని ఆలేరు మాజీ ఎమ్మెల్యే జెడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిలు జనగామ ఉపేందర్ రెడ్డి , బీర్ల ఐలయ్య హాజరై ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు. పీసీసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రావనవధ కార్యక్రమంలో భాగంగా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అంతకుముందు పార్టీ కార్యాలయంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శులు రాపోల్ జయప్రకాష్, ఆత్మకూరు జెడ్పీటీసీ నరేందర్ గుప్తా, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నీలం వెంకటస్వామి, నియోజకవర్గంలోని పలం మండలాల నుంచి హాజరైన పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

యాదాద్రిలో జోరువానా

- కొండ కింద పార్కింగ్‌లో

మునిగిన వాహనాలు



నవతెలంగాణ- యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట పట్టణంలో మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఒక్కసారిగా కుండపోతగా జోరు వాన కురిసింది ఈ వర్షం సుమారు గంటపాటు ఉంది.వర్షం వల్ల కొండ కింద దేవస్థానం ఏర్పాటుచేసిన పార్కింగ్ స్థలం మొత్తం జలమయంగా మారడంతో పాటు అందులో పార్క్ చేసిన కార్లు సగం వరకు మునిగాయి.దాంతోపాటు కొండ కింద మెయిన్ రోడ్డు పైమొత్తం వర్షం నీరు నిలిచింది. వేసవికాలం అనంతరం వచ్చిన మృగశిర కార్తెలో మొట్టమొదటిసారిగా భారీ వర్షం కురవడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరియగా,యాదాద్రి ఆలయ నగరిలో మాత్రం ఆందోళన వ్యక్తం అయింది. ఒక వర్షానికి ఆలయ నగరిలో వర్షం నీరు భారీగా రాగా,రాబోయే రోజుల్లో మరి భారీ వర్షాలు ఉన్నందున నగరి ప్రాంతం ఎలా ఉంటుందో అని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

నవ తెలంగాణ- ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వ నిధులతో డీసీపీ రాజేష్ చంద్ర చొరవతో ఆలేరు పట్టణంలోని జాతీయ రహదారిని కలుపుతూ 10 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు ఎస్సై జి.వెంకట శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు., 4 సాయిబాబా దేవాలయం నుండి, హైవే జంక్షన్ మీద,కొలనుపాక ఫ్లై ఓవర్ దగ్గర 2, ఎంపీడీవో కార్యాలయం ప్రభుత్వ ఆసుపత్రి చౌరస్తా వద్ద 2,కొలనుపాక రోడ్ సంతోషిమాత గుడి దగ్గర 2కెమెరాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

ప్రజలపై భారాలు మోపటానికి బీజేపీ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ - భువనగిరి

రాష్ట్రంలో ప్రజలపై గ్యాస్ పెట్రోలు డీజిల్ నిత్యావసర వస్తువుల ధరలను అడ్డు అదుపు లేకుండా మరింత పెంచడానికి బీజేపీ ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తుందని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. ధరలు అదుపు చేయలేని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం సామాన్యుల నిత్యావసర వస్తువులు పెంచుతూ ఇంకా బారాలు వేయటానికి ప్రచారం చేయడానికి బండి సంజయ్ పిలుపునిచ్చారని విమర్శించారు. నిరుపేదలు రోజువారీగా నిత్యవసర వస్తువులు గ్యాస్ పెట్రోలు డీజిల్ కేంద్ర ప్రభుత్వం ధరలు నియంత్రించడంలో విఫలమైందని పేర్కొన్నారు .జీఎస్టీ ని ఎత్తివేసి ప్రజలకు తెలియజేయాలి. అప్పుడే ప్రజల దగ్గరికి వెళ్లాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు.

అమరుల కుటుంబాలను ఆదుకున్న సీఎం కేసీఆర్

- జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి



భువనగిరిరూరల్

నవతెలంగాణ- భువనగిరిరూరల్

తెలంగాణ సాధనలో అమరులైన వారి కుటుంబాలను సీఎం కేసీఆర్ గౌరవించి ఆదుకున్నారని జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అమరుల సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. తొలుత కార్యక్రమంలో తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ వారి ఆత్మలకు శాంతి కలిగేలా రెండు నిమిషాలు మౌనం పాటించారు. తెలంగాణ కోసం అమరులైన వారి కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ఆలేరురూరల్

తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో దశలలో ఉద్యమాలు జరిగాయని, రాష్ట్ర సాధనలో ఎందరో అమరులయ్యారని, తెలంగాణ రాష్ట్ర సాధించుకున్న తరువాత ముఖ్యమంత్రి అమరుల కుటుంబాలను ఆదుకుని గౌరవించారన్నారు. జిల్లాకు చెందిన 33 అమరుల కుటుంబాలను ఆదుకున్నట్టు తెలిపారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో కాసోజు శ్రీకాంతా చారిది మొదటి త్యాగమని, మన జిల్లాకు చెందిన వారని అన్నారు. ముఖ్యమంత్రి హైదరాబాదులో అమరుల కుటుంబాలను సన్మానిస్తున్నారని, వారిలో శ్రీకాంతా చారి తల్లి ని కూడా సన్మానించుకుంటున్నట్లు తెలిపారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ 2014 తర్వాత తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని ఈనెల 2 నుండి 22 వరకు ఊరూరా, వాడవాడలా అందరికి తెలియపరుస్తూ సంబరాలు జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టరు దీపక్ తివారీ, అదనపు కలెక్టర్ డి.శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, ఎంపిపి నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : 1260 అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని ఎంపీపీ గంధమల్ల అశోక్ అన్నారు. .గురువారం మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి తెలంగాణ కోసం చేసిన త్యాగాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు. వైద్యాధికారి నవీన్ రెడ్డి ,జూనియర్ అసిస్టెంట్ మంజుల ,సీనియర్ అసిస్టెంట్ హవీలా, పంచాయతీ కార్యదర్శులు రాహుల్ రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి ,సర్వర్ నాయక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని శర్బనాపురం గ్రామంలో తెలంగాణ అమరవీరుల దినోత్సవ వేడుకలనుఘనంగా నిర్వహించారు. అమరవీరుల చిహ్నం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కనుకరాజు , ఉప సర్పంచ్ గడ్డమీద నరేష్, సీపీఐ(ఎం) మండల కార్యవర్గ సభ్యులు సత్య రాజయ్య, వార్డు సభ్యులు సుదగాని నరేందర్, మద్దెల భాగ్యలక్ష్మి ,బోడ విజయ్, మద్దెల నర్సయ్య, సల్లూరి మల్లయ్య ,ఏదు రాములు, గ్రామపంచాయతీ సిబ్బంది బోడ బాబు, ఏదు జహంగీర్ ,బొమ్మెల రాంచేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన అమరవీరులకు, ఆలేరు పట్టణంలో గురువారం , ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణలో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆలేరు పట్టణ మున్సిపల్ చైర్మన్ వస్పరీ శంకరయ్య, హాజరై అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల పాత్ర మరువ లేనిదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, కార్యకర్తలు, మహేంద్ర యువసేన సభ్యులు పాల్గొన్నారు.

మోత్కూరు:తెలంగాణ రాష్ట్ర సాధనలో కాసోజు శ్రీకాంతాచారి త్యాగం మరువలేనిదని, ఆయన త్యాగం ఎంతోగొప్పదని మోత్కూరు జడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్ రెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీ నర్సింహారెడ్డి, మున్సిపల్ చైర్మెన్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం శ్రీకాంత్ చారి స్వగ్రామం మోత్కూరు మండలం పొడిచేడుగ్రామంలో శ్రీకాంత్ చారి విగ్రహానికి, ప్రభుత్వ కార్యాలయాల్లో అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పొడిచేడుకార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయినరమేష్, సర్పంచ్



మోత్కూరు



ఆలేరుటౌన్

పేలపూడి మధు, ఉపసర్పంచ్ కొప్పె వెంకటేష్, సింగిలిండో వైస్ చైర్మెన్ పేలపూడివెంకటేశ్వర్లు, పి.సత్యనారాయణచౌదరి, గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి సైదులు, మహిళా అధ్యక్షురాలు మల్లం అనిత, జిట్ట లక్ష్మయ్య, పానుగుల విష్ణుమూర్తి, మల్లం సైదులు, కొప్పె మల్లేష్, డి.యాదగిరి, బి.నర్సయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో, మోత్కూరు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి అమరుల సంస్మరణ తీర్మానం చదివి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీ నర్సింహారెడ్డి, ఎంపీడీవో పోరెడ్డి మనోహర్ రెడ్డి, తహసీల్దార్ షేక్ అహ్మద్, మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, కమిషనర్ సి. శ్రీకాంత్, కౌన్సిలర్లు బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి, పురుగుల వెంకన్న, గుర్రం కవిత, లెంకల సుజాత, పి.ఆనందమ్మ, ఎండి.షాహిన్ సుల్తాన, జూనియర్ అసిస్టెంట్ ఆర్.ప్రభాకర్ రెడ్డి, ఏపీఎం కరుణాకర్, అంగన్వాడి సూపర్ వైజర్ కె.మంగమ్మ, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, బీసీ సెల్ అధ్యక్షుడు పానుగుల విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు పట్టణం లోని స్తూపం వద్ద నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ ఎరుకల సుధా హెమెందర్ గౌడ్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా మారుస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్కే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మేడబోయిన కాటంరాజు ,కౌన్సిలర్లు గౌళికార్ అరుణ రాజేష్, బూడిది సురేందర్ ,సీస విజయలక్ష్మి కృష్ణ ,బిట్టు సరోజ హరీష్ ,తాళ్లపల్లి నాగరాజు ,బబ్బురి మౌనిక శ్రీధర్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య ,సయ్యద్ బాబా ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

26న ధర్నాను విజయవంతం చేయండి

- రైతుసంఘం జిల్లా కార్యదర్శి

మాటూరి బాలరాజు

నవ తెలంగాణ -ఆలేరుటౌన్



ఇల్లు లేని నిరుపేదల కోసం ఇండ్లు ఇండ్ల స్థలాల సాధన కోసం ఈనెల 26న తహసీల్దార్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటలు బాలరాజు అన్నారు. గురువారం స్థానిక ఏసీరెడ్డి భవనంలో ప్రజాసంఘాల పోరాట వేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేండ్లు గడిచినప్పటికీ పేదలకు ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని చెప్పారు. పేదలకు సరిపడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించకపోవడం వల్ల పేదల సొంతింటి కల నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికీ 125 గజాల స్థలాన్ని పట్టా చేసి ఇవ్వాలని, బీడీ కార్మికులకు ఏ లాంటి షరతులు లేకుండా పెన్షన్ ఇవ్వాలని, రుణమాఫీని ఏక కాలంలో చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ , కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి, సీఐటీయూ మండల కన్వీనర్ మోరిగాడి రమేష్ , వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జూకంటి పౌలు, రైతు సంఘం మండల కార్యదర్శి సూదగాని సత్య రాజయ్య, డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్ , సీఐటీయూ మండల కన్వీనర్ సంఘీ రాజు ,రైతు సంఘం నాయకులు ఘనగాని మల్లేశం,వడ్డేమాన్ బాలరాజు ,కటికం సుదర్శన్, కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి మిట్ట శంకరయ్య వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఐలూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇస్మాయిల్‌కు సన్మానం

నవతెలంగాణ - భువనగిరి



ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలూ) రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైన ఎండి.ఇస్మాయిల్‌ను పట్టణంలోని దుంపల మల్లారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో గురువారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ,బంధు మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ హాజరై మాట్లాడుతూ ఇస్మాయిల్ చిన్నతనం నుండి ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో ,డీవైఎఫ్ఐ యువజన సంఘం ద్వారా సమాజ మార్పు కోసం తన వంతు కృషి చేశాడన్నారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ న్యాయవాదిగా అనేక కేసులను వాదిస్తూ రాణించాడన్నారు. భువనగిరి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా కూడా ఎన్నికయ్యాడని ,జూన్ 17 ,18 తేదీల్లో భువనగిరిలో జరిగిన ఐలూ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఇస్మాయిల్ ఎన్నిక కావడం అందరికీ గర్వకారణమని కొనియాడారు. గద్దె నరసన్న అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ ,బట్టుపల్లి అనురాధ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశు, సీనియర్ నాయకులు సంగు నరేందర్,పట్టణ కమిటీ సభ్యులు గంధమల్ల మాతయ్య, బంధల ఎల్లయ్య కల్లూరి నాగమణి, పట్టణ నాయకులు బ్రహ్మం, దండు పద్మారావు, ఆడపు గిరి ,దండు ధనలక్ష్మి, గంధమల్ల బాలమణి, వడ్డబోయిన వెంకటేశు ,పోకల దయానంద్,నక్కల ఆదినారాయణ, రమణ ,బండారి శంకర్ పాల్గొన్నారు.

కర్ర స్తంభాలే దిక్కాయే!

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం



మండలంలో విద్యుత్తు లూస్ లైన్లు రైతులను,వాహన దారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. విద్యుత్తు లూజు లైన్ ల వల్ల ప్రమాదం పొంచి ఉన్నా అధికారులు పట్టించుకోని పరిస్థితి దాపురించిందని పలువురు రైతులు వాపోతున్నారు.విద్యుత్ అధికారులకు చెప్పి విసిగి వేసారిన రైతులు కొంతమంది విద్యుత్ లూజు వైర్లను పైకి ఎత్తెందుకు కర్ర స్తంభాలను ఏర్పాటు చేసుకున్న పరిస్థితి మండలంలో నెలకొంది.మండల కేంద్రము నుండి గాంధీ నగర్ తండా,మూడు గుడిసెల తండా,గంగ మూల తండా, వాచ్య తండ, కడప గండి తండా,బోటు మీ తండా, పోర్లగడ్డ తండా లకు వెళ్లేందుకు నిర్మించబడ్డ రోడ్డులో విద్యుత్తు లూజు లైన్లు వున్నాయి. ఈ రోడ్డు వెంట వెళ్లే వరి ధాన్యం తరలింపు లారీలు,గడ్డి ట్రాక్టర్ల యజమానులు కర్రలతో వైర్లు పైకెత్తి వెళ్తున్నారు.ఆద మరిచి వెళ్తే అంతే సంగతులు. అనేకసార్లు వైర్లు ఆనుకుని మంటలు లేచి సమీపంలోని వ్యవసాయ బావుల వద్ద మోటర్లు కాలిపోయిన పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోకపోవడంతో తాత్కాలికంగా కర్ర స్తంభాల ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని వెంటనే లూస్ లైన్లను సరిచేసి నూతనంగా స్తంభాలను నిర్మించాలని కోరుతున్నారు.

అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అమరులైన త్యాగాలు మరువలేనివని జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరుల సంస్మరణ సభ ప్రత్యేక సమావేశాన్ని జెడ్పీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం మహానుభావులు త్యాగాలు చేసిన పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జెడ్పీ సీఈవో సిహెచ్.కృష్ణారెడ్డి,జెడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

సమావేశానంతరం ప్రహరీ గోడ పై రభస....

జెడ్పీకార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం మధ్యలో ప్రహరీ గోడ నిర్మిస్తుండగా ఆ గోడ నిర్మాణం ఆపేయాలని ఎంపీపీ, ఎంపీటీసీలు కోరారు. బాగా ఎట్టి పరిస్థితుల్లో ప్రహరీ గోడ నిర్మాణాన్ని ఆపేది లేదని జెడ్పీచైర్మెన్ ఖరాకండిగా తేల్చి చెప్పారు. జెడ్పీచైర్మెన్ గోడ నిర్మాణం నిలిపివేయాలనడంతో ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, ఎంపీటీసీలు బొక్క కొండల రెడ్డి సామల వెంకటేష్ రాసార మల్లేష్ యాదవ్ జెడ్పీ కార్యాలయం ముందు కూర్చొని, నిరసన వ్యక్తం చేశారు. పార్కింగ్ సమస్య ఇబ్బంది అవుతుందని, కార్యాలయానికి వచ్చే ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రహరీ గోడ నిర్మాణం ఆపేయాలని డిమాండ్ చేశారు. ప్రహరీ గోడ నిర్మాణం జెడ్పీ ఆఫీస్ ఎంపీడీవో ఆఫీస్ మధ్యల యుద్ధంలా తయారైంది. ఈ విషయంపై కలెక్టర్, జెడ్పి సీఈఓలకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

అధికారం కోసం జెండాలన్నీ ఒక్కటైనా కేసీఆర్‌తోనే ప్రజలు

- మార్కెట్ చైర్మెన్ యాకూబ్ రెడ్డి

నవతెలంగాణ-మోత్కూరు



రాష్ట్రంలో ప్రతిపక్షాలు చేస్తున్న హడావుడి అంతా అధికారం కోసమేనని, అధికారం కోసం జెండాలన్నీ ఒక్కటైనా ప్రజలు మాత్రం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీవైపే ఉన్నారని మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొణతం యాకూబ్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తొమ్మిదేండ్ల పాలనలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజల్లోకి మరింత తీసుకెళ్లడానికి దశాబ్ది ఉత్సవాలు ఎంతగానో ఉపయోగపడ్డాయని, 20 రోజులుగా నిర్వహించిన ఉత్సవాల్లో ప్రజలు ఎంతో సంతోషంగా పాల్గొని విజయవంతం చేశారన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, ఏనాడూ ప్రజల గురించి ఆలోచించని పార్టీలు ఎన్నికలు రాగానే తామేదో చేస్తామంటూ హడావుడి చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధి మోడల్ దేశమంతా అమలు చేయడానికి సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ను తెలంగాణకే కాకుండా దేశానికి భరోసా ఇచ్చే పార్టీగా రూపాంతరం చెందుతుందని తెలిపారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న నాయకులు పాలకులుగా కాకుండా సేవకులుగా పని చేస్తున్నారని, సేవకుల్లాగానే పని చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజల నుంచి ఎంతో ఆదరణ ఉందని, మూడోసారి కూడా ప్రజలు బీఆర్ఎస్ నే ఆశీర్వదిస్తారన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను 20 రోజులుగా నిర్వహించి విజయవంతం చేసిన ప్రజలకు, అధికార యంత్రాంగానికి, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కొండా సోంమల్లు, మాజీ ఎంపీటీసీలు జంగ శ్రీను, పానుగుల విష్ణుమూర్తి, కూరెళ్ల దాస్ ఉన్నారు.

గుట్టలో దొంగలు అలజడి

-30 తులాల బంగారం చోరీ

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట పట్టణ పరిధిలో బుధవారం రాత్రి దొంగలు అలజడి సృష్టించారు. పట్టణ పరిధిలోని శ్రీరామ్ నగర్ లో ఉన్న ఒక ఇంట్లో బంగారం వెండి దొంగలించారు .స్థానిక సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన చెరుకుపల్లి కొండల్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని దొంగలు ఇంటి తాళం పగలగొట్టి 35 తులాల బంగారం 14 తులాల వెండి దొంగలించారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





బీర్ల ఐలయ్య పరామర్శ

నవతెలంగాణ- ఆలేరుటౌన్

పట్టణ కేంద్రంలోని సిల్క్ నగర్ కాలనీకి చెందిన సీనియర్ పాత్రికేయుడు చింతకింది వెంకటేశ్వర్లు ,తండ్రి వాసుదేవ్ ఇటీవల మృతిచెందాడు. గురువారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య కుటుంబాన్ని పరామర్శించి వాసుదేవ్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎ.ఎజాస్, కే .వెంకటేశ్వర్లు, మధు సూదన్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ కె. సాగర్ రెడ్డి, కే. సిద్దులు, ఉప్పలయ్య కిష్టయ్య, అజయ్, లోకేష్, రమేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

● పలువురు కాంగ్రెస్ నేతలను అరెస్టు ● బీఆర్ఎస్ పతనం తప్పదు ● పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి


నల్లగొండ కలెక్టరేట్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

మోసపూరిత హామీలతో పాలన సాగిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనకు పతనం తప్పదని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి విమర్శించారు. దశాబ్ది ఉత్సవాల దగా అంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం నల్లగొండ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎన్జీ కళాశాల వద్ద కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకున్న పోలీసులు పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులను అరెస్టు చేసి స్టేషన్‌కు తీసుకెళ్లేందుకు యత్నించారు. అనంతరం రామగిరి సెంటర్‌లో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గుమ్మల మోహన్‌రెడ్డి మాట్లాడారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ విధానాల నిరసిస్తూ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ రఘునాథరెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, కనగల్ తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనుప్‌రెడ్డి, జూకూరి రమేష్, కౌన్సిలర్లు ఇంతియాజ్, జూలకంటి ధనలక్ష్మి, కరుణాకర్ రెడ్డి, కలీం,నాయకులు కత్తుల కోటి, అఫ్జల్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, జూలకంటి సైదిరెడ్డి, నరేష్‌రెడ్డి, బాలకృష్ణ రమేష్ యాదవ్ కార్తీక్, నాగరాజు,సతీష్,రాజు, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక నరసింహారెడ్డి ఆదేశాలతో...

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల పేరుతో తెలంగాణ ప్రభుత్వం ప్రజలను దగా చేస్తుందని ఆరోపిస్తూ టీపీసీసీ ప్రతినిధి దుబ్బాక నరసింహారెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా కేంద్రంలోని గడియారం చేరస్తాలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసుల అరెస్టు చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ వైస్ ఎంపీపీ జిల్లపల్లి పరమేష్,పిట్ట చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడరూరల్ : అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వారి ఆశయాలకు అనుగుణంగా పని చేయకుండా నిరంకుశంగా వ్యవహరిస్తుందని డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి బయలుదేరి రాజీవ్ చౌక్ వద్ద సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం కాంగ్రెస్ నాయకులు ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ మెంబెర్ చిరుమర్రి కృష్ణయ్య, మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్లు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, కిసాన్ సేల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవరకొండ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా ధనాన్ని వృధా చేస్తూ, పార్టీ ప్రచారం చేసుకుంటున్నందుకు గురువారం దశాబ్ది ఉత్సవాల దగా నిరసన చేపట్టినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్యే నేనావతు బాలు నాయక్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ పదితలల దిష్టిబొమ్మ దహనం చేశారు . అనంతరం ర్యాలీ నిర్వహించ ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొండమల్లెపల్లి ఎంపీపీ రేఖ శ్రీధర్‌రెడ్డి, వరలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాన్, కుక్కల గోవర్ధన్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ సంజీవ్‌రెడ్డి, లెండల మోహన్, మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, కృష్ణయ్య, ఎల్లయ్య, రాజేష్‌రెడ్డి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.


చండూర్

కేతపల్లి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు వెచ్చిస్తూ, పార్టీ ప్రచారం చేస్తుంది, ఇందుకు నిరసనగా దశాబ్ది దగా పేరుతో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య ఆధ్వర్యంలో వేదాస్ శ్రీధర్‌కుమార్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో గురువారం కేతపల్లిలో కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ బ్యాంక్ చైర్మెన్ బోళ్ళ వెంకట్‌రెడ్డి, పెరుమల్ల శేఖర్, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ దైద రవీందర్, టీపీసీసీ ముస్లిం మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎండి.యూసఫ్ జానీ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : తెలంగాణలో బి ఆర్ ఎస్ పార్టీ పథకం ఖాయమని కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి చల్లమల్ల కృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న దశాబ్ది ఉత్సవాలకు వ్యతిరేకంగా గురువారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు మున్సిపల్ పట్టణంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా 21రోజుల పాటు దశాబ్ద ఉత్సవాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఏమి అభివృద్ధి పనులు చేశారని దశాబ్ద ఉత్సవాలు జరుపుతున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసుకుంటూ ర్యాలీతో వచ్చి రైతులకు లక్ష లోపు పంట రుణాలను తక్షణమే వడ్డీతో సహా మాఫీ చేయాలని తహసీల్దార్ అర్జున్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు వడ్డేపల్లి భాస్కర్‌సాగర్, మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, కల్లెట్ల మారయ్య, యాదయ్య జావిద్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న దగాకు నిరసనగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం తహసిల్దార్ ప్రసాద్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి



నకిరేకల్

దైద రవీందర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, దైద స్వప్న, నాయకులు దుబ్బాక యాదగిరిరెడ్డి, ఎండీ.యూసుఫ్, అబ్దుల్ మజీద్, వంటెపాక నాగయ్య, చెనగోని రాజశేఖర్‌గౌడ్, నర్సింగ్ మహేష్, వంటెపాక సతీష్, మాచర్ల శేఖర్, ప్రభు కుమార్, సురేష్, బక్కులు తదితరులు పాల్గొన్నారు.

మెటీరియల్ అందజేత

నవతెలంగాణ-త్రిపురారం



అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని లోక్యతండాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సావాలలో భాగంగా పోటీ పరీక్షలకు ప్రిప్రేరవుతున్న నిరుపేద గిరిజన యువతి యువకులకు గ్రూప్ -టు,గ్రూప్ -త్రీ,గ్రూప్ -ఫోర్,కి సంబంధించిన స్టడీ మెటీరియల్ ఏకే ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.యస్ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధనావత్ హనుమంతునాయక్, తండానాయక్, గ్రామశాఖ అధ్యక్షుడు కాంతారావు నాయక్, వార్డ్ మెంబర్ లాలూ నాయక్, స్వామినాయక్, యూత్ అధ్యక్షుడు దత్తాత్రేయ, మున్నూరు కాపు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, వెంకటేశ్వర్లునాయక్, భగ్గునాయక్, జాను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఆవు మృతి

నవతెలంగాణ- నేరేడుచర్ల

నెరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యంతో ఆవు మృతి చెందింది. వివరాల్లోకి వెళితే పెన్ పహాడ్ మండలం నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన రైతు ఐతబోయిన వెంకన్నకు చెందిన ఆవు ఎండాకాలం కాలం కావడంతో మేత కోసం మేడారం వెళ్లింది. మేడారం గ్రామ శివారులో విద్యుత్ శాఖ ఏర్పాటు చేసిన సింగల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎటువంటి రక్షణ ఏర్పాట్లు చేయకపోవడంతో నీళ్లు తాగడానికి వెళ్లిన ఆవు విద్యుద్ఘాతంతో అక్కడే చనిపోయింది.కుటుంబానికి ఆధారంగా ఉన్న ఆవు చనిపోవడంతో ప్రభుత్వం ఆదుకోవాలని రైతు వెంకన్న అధికారులను వేడుకుంటున్నాడు.

ఇంటింటికి ప్రభుత్వ పథకాల వివరణ

నవతెలంగాణ- తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రంలో గురువారం కేంద్ర ప్రభుత్వం 9 సంవత్సరాలుగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన సుపరిపాలన, కేంద్ర ప్రభుత్వ పథకాలన్నిటిని ఇంటింటికి వివరిస్తూ బీజేపీ నాయకులు పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఎలిసోజు దీన్ దయాళ్,మేడ బోయిన యాదగిరి, కొండ సోమయ్య, సుభాష్ రెడ్డి, ఈదునూరు జ్యోతి, మూల వెంకటరెడ్డి, ఈదునూరు యాదవ రెడ్డి, వీరం లక్ష్మారెడ్డి, బోడ మల్లయ్య, తీపిరెడ్డి సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కబ్జా చేయడం కోసమే ఎమ్మెల్యే ప్రయత్నం

నవతెలంగాణ-దేవరకొండ

స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో నిర్మిస్తున్న సమీక్రుత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిలిపివేయాలని రెండు రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకులకు గురువారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా లాలు నాయక్ మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులను ప్రయోజకులను చేసిన ఈ కాలేజ్‌లో వెజ్ నాన్ వెజ్ మార్కెట్ పెట్టి విద్యార్థుల జీవితాలను నాశనం చేయడమే కాకుండా ఇప్పుడున్న మార్కెట్‌ని కబ్జా చేయడం కోసమే ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వెంటనే ఇక్కడ నిర్మించాలనుకుంటున్న మార్కెట్‌ని వెంటనే నిలుపువేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ పూర్వ విద్యార్థులు ఉప్పల వెంకటేష్, నాగిళ్ళ అంజి, కొండల్, మురళి, వెంకటేష్, శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యతోనే సంపూర్ణ వికాసం

నవతెలంగాణ -సూర్యాపేట రూరల్

మొక్కుబడిగా సాగే బోధనలతో కాకుండా విలువలతో కూడిన విద్యను అందించినప్పుడే విద్యార్థికి సంపూర్ణ వికాసం లభిస్తుందని ఇమాంపేట ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బి. శంకర్ నాయక్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... విద్య కోసం కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తుందని అన్నారు. సాధారణ విద్య గానీ, సాంకేతిక విద్యగానీ నైతిక విలువలతో మేళవించి అందజేస్తేనే సార్థకత ఉంటుందని చెప్పారు. మొదటగా ప్రిన్సిపాల్ శంకర్ నాయక్ జ్యోతి ప్రజ్వలన చేశారు.2022-23విద్యాసంవత్సరం లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను,వారి తల్లిదండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు సన్మానం

నవ తెలంగాణ-తిరుమలగిరి

మండల కేంద్రంలో ఉష్శ్రీ కళాశాల కరస్పాండెంట్ పాలబిందల శ్రీనివాస్ కళాశాలకు చెందిన ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మండల టాపర్స్ గా ,స్టేట్ ర్యాంకులు సాధించినందుకు గాను తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవం నాడు గౌరవ విద్యుత్ శాఖ మాత్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, జెడ్పీచైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు చే అవార్డు పొందారు. గురువారం తిరుమలగిరి శాలివాహన సంఘం కమిటీ సభ్యులు శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం కమిటీ అధ్యక్షులు పాలబిందెల సుభాష్, ఉపాధ్యక్షులు పాల బిందెల శేఖర్, సహాయ కార్యదర్శి పాల బిందెల వెంకన్న, ప్రచార కార్యదర్శి పాల బిందెల కుమార్, గౌరవ సలహాదారులు పాల బిందెల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధేలక్ష్యంగా పనిచేస్తా

ఎంపీటీసీ సిలువేరు విష్ణు

నవతెలంగాణ-మర్రిగూడ



ఎంపీటీసీ పరిధిలోని దామెర భీమనపల్లి, కమ్మగూడ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని ఎంపీటీసీ సిలువేరు విష్ణు అన్నారు. గురువారం మర్రిగూడ మండలం కమ్మగూడ గ్రామంలో మూడు లక్షల రూపాయల ఎంపీటీసీ నిధులతో చేపట్టబోయే స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణ పనులను సర్పంచ్ మార్నేని నిర్మలతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిల సహకారంతో మరిన్ని నిధులను రెండు గ్రామాలకు మంజూరు చేయించి అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ చిన్నయ్య, గ్రామ పెద్దలు మర్నేనీ దామియన్, జోజి అర్లయ్య, జకోబు, మేల్కి లూర్ధయ్య, సాగర్, ప్రకాష్, శౌరయ్య, శరత్ తదితరులు పాల్గొన్నారు.

26న కేటీఆర్ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ -తుంగతుర్తి

ఈనెల 26న మండల కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అధ్యక్షతన జరిగే ప్రగతి నివేదిక బహిరంగ సభకు మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, రాజ్యసభసభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ హాజరుకానున్నట్టు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని గొట్టిపర్తి,మంచ్యతండ,సంగెం, గుడితండ,రామన్నగూడెం తండ గ్రామపంచాయతీలలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ సభకు ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాజుల యాదగిరి,ఏశమల్ల సృజన్, మల్యాల రాములు, సర్పంచులు చందా వెంకన్న, శారదా మాన్సింగ్, కాంతమ్మ రాములు,ఎంపీటీసీలు కేతిరెడ్డి లతా విజయకుమార్ రెడ్డి,ఆంగోత్ నరేష్, ఉప సర్పంచ్ తెడ్డు హరిబాబు, నాయకులు రవి ,తాళ్లపల్లి యాదగిరి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన కుంభం కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని పెద్దాపురం గ్రామానికి చెందిన చిర్ర రవికుమార్ సరితల కుమార్తె, కుమారుని నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సుందర్, సత్తయ్య, వినోద్ కుమార్, సత్తార్ పాల్గొన్నారు.

పేదలు ఎటు పోవాలి...?

- ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం.. మరో మరణం
- అవస్థలు పట్టించుకోవడం లేదంటున్న బాధితులు



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రభుత్వ ఆసుపత్రుల డాక్టర్ల నిర్లక్ష్యంతో రోగులకు పడిగాపులే మిగిలిపోతున్నాయి. ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. లక్షలు ఖర్చుపెట్టి వైద్యం చేయించుకునే స్తోమత లేని పేదలు సరైన వైద్యం అందకుంటే ఎటు పోవాలి? తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను ఖర్చుపెట్టి పేదలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు ప్రయత్నం చేస్తూ ఉంటే వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పేదలకు వైద్యం అందక నానా అవస్థలు పడుతున్నారు.



నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గతంలోనూ సరైన వైద్యం అందక ఎన్నో మరణాలు సంభవించినప్పటికీ వైద్యుల తీరులో ఎలాంటి మార్పు రాలేదు. తమకేమీ పట్టనట్టు అదే ధోరణితో వ్యవహరిస్తున్నారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మరో కవల జంట మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నవ్య బంధువులు తెలిపిన ప్రకారం.. నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం కురుమర్తి గ్రామానికి చెందిన నవ్య డెలివరీ కోసమని నాలుగు రోజుల క్రితం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. కడుపులో కవల శిశువులు ఉన్నారని ఆపరేషన్ చేస్తామని చెప్పిన వైద్యులు ఆపరేషన్ చేయకపోవడం వల్ల కడుపులోనే శిశువులు మరణించారు. సర్కారు మాటలే తప్ప రోగుల అవస్థలను వైద్యులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని, ఆపరేషన్ అవసరమని తెలిసినా నార్మల్ డెలివరీ కోసం వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించాలని...నొప్పులు రాకుండా ఇంజక్షన్లను, మాత్రలు ఇచ్చారని పేర్కొన్నారు. కడుపులో కవల పిల్లలు ఉన్నారని తెలిసిన నవ్య గత ఏడు నెలల క్రితమే ఆసుపత్రిలో చేరింది. అయితే గత పది రోజుల క్రితం అంతా బాగానే ఉంది అంటూ వైద్యులు ఇంటికి పంపించి వేశారు. అయితే కడుపులో ఇబ్బందిగా ఉంది అంటూ గత సోమవారం తిరిగి నవ్య ఆస్పత్రిలో జాయిన్ అయినా ఎమర్జెన్సీ కేసు కింద ట్రీట్ చేసి ఆపరేషన్ చేయకుండా వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. కడుపులో కదలికలు లేవని చెప్పడంతో వైద్యులు స్కానింగ్ చేయించుకొని రమ్మని బయటికి పంపించి వేశారు. స్కానింగ్ చేసిన సదరు స్కానింగ్ నిర్వాహకులు కడుపులోని శిశువులకు ఏమాత్రం కదలికలు లేవని చెప్పడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తిరిగి వచ్చిన నవ్య అదే విషయాన్ని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు చెప్పినప్పటికీ అప్పుడు కూడా ఆపరేషన్ చేయకుండా నలుగురికి ఆపరేషన్ చేసిన అనంతరం ఆపరేషన్ చేసి చివరకు మృతి చెందిన కవల శిశ్యులను బయటకు తీశారు. పిల్లలిద్దరూ చనిపోయారంటూ బంధువులకు చూపించారు. శిశువులను చూసిన బంధువులు బోరున విలపిస్తూ శిశువులు ఎలా మరణిస్తారని ప్రశ్నించడంతో అక్కడి నుండి వెళ్ళిపోవాలంటూ సెక్యూరిటీ గార్డులు బలవంతంగా బయటికి పంపించి వేశారు. దీంతో నవ్య బంధువులు ప్రభుత్వ ఆసుపత్రి బయట ధర్నా నిర్వహించారు. అక్కడికి చేరుకున్నపోలీసులు బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మీరు వెళ్లి పోవాలని అక్కడి నుండి వారిని పంపించి వేశారు. కాగా డెలివరీ అనంతరం నవ్యకు ఆక్సిజన్ సరిగా అందకపోవడంతో వైద్యులు చికిత్సను అందజేస్తున్నారు. బంధువులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించి శిశువుల మరణానికి కారణమైన వైద్యులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మరొకసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. న్యాయం జరగని పక్షంలో జిల్లా కలెక్టర్‌ను సైతం కలిసి ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

బీఎస్పీ మద్దతు...

బహుజన సమాజ్ పార్టీ నల్లగొండ జిల్లా కో కన్వీనర్ పెరిక అభిలాష్, నల్లగొండ నియోజకవర్గం ఇంచార్జ్ కొల్లోజు వినోద్‌చారి, మండల ఉపాధ్యక్షులు నవీన్‌లు మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా తరచూ మరణాలు సంభవిస్తున్నాయని దీనిపై సమగ్ర విచారణ చేపట్టి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటూ వారిని వెంటనే సస్పెండ్ చేయాలని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేదలకు సరైన వైద్యం అదే విధంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు..

డాక్టర్ లచ్చు నాయక్ (సూపరింటెండెంట్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి)

వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తేలితే చర్యలు తప్పవు. నవ్య రెండవ కాన్పు కోసం గత నాలుగు రోజుల క్రితం హాస్పిటల్లో చేరింది. అప్పటి నుండి వైద్య సేవలను అందిస్తున్నాం. జరిగిన సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తాం. నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలిస్తే చర్యలు తీసుకుంటాం.

దశాబ్ది ఉత్సవాల పేరుతో విచ్చలవిడిగా ప్రజాధనం ఖర్చు

నవతెలంగాణ-కోదాడరూరల్

దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రభుత్వం విచ్చలవిడిగా ప్రజాధనాన్ని ఖర్చు చేస్తుందని మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ఉపాధ్యక్షురాలు పద్మావతిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం టిపిసిసి పిలుపు మేరకు దశాబ్ది ఉత్సవాల పేరుతో దగా చేయడాన్ని నిరసిస్తూ పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ఖమ్మం క్రాస్ రోడ్డు మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఖమ్మం క్రాస్ రోడ్డులో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీలను దహనం చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి పలు డిమాండ్లతో కూడిన వినతి పాత్రాన్ని ఆర్డీవో కిషోర్‌కుమార్‌కు అందజేసి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, మండల అధ్యక్షులు వరప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిని విమర్శించే నైతిక హక్కు లేదు

నవతెలంగాణ - తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గంలో అక్రమ ఇసుక వ్యాపారంలో కోట్లు సంపాదించి,దళిత బంధు పథకంలో నిరుపేదల వద్ద కమిషన్లు తీసుకొని, దళిత దొరగా చలామణి అవుతున్న స్థానిక శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ రేవంత్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గాదరి కిషోర్ కుమార్ అవినీతి గురించి, నియోజకవర్గంలోని బలహీనుల వద్ద నుంచి భూములు లాక్కోవడం పట్టాలు చేసుకోవడం,ప్రశ్నిస్తే దాడి చేయడం యావత్ రాష్ట్రానికి తెలుసన్నారు.ఈ నియోజకవర్గానికి ఎంతోమంది ఎమ్మెల్యేగా పనిచేశారని ఏ ఒక్కరు కూడా ఇసుక మాఫియాకు పాల్పడలేదన్నారు. ఇసుక మాఫియాకు పాల్పడిన వ్యక్తిగా మీ పేరు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. కిషోర్ కుమార్ చేసే అవినీతి ఆగడాలకు కాలం దగ్గర పడిందని, త్వరలోనే ఓటు ద్వారా నియోజకవర్గ ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు బింగి భిక్షపతి, మద్దెల నరేష్,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ధనంతో పార్టీ ఉత్సవాలు జరుపుకున్న కేసీఆర్

- ముందస్తు అరెస్టులు అన్యాయం : పటేల్ రమేష్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రభుత్వ ధనంతో ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ ఉత్సవాలు జరుపుకున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి విమర్శించారు.గురువారం స్థానిక తన నివాసంలో పోలీసులు గృహ నిర్బంధం నేపథ్యంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.టీపీసీసీ పిలుపుమేరకు నియోజకవర్గ కేంద్రాలలో నిరసన కార్యక్రమాలకు సమాయత్తమైన నేపథ్యంలో పోలీసులు పట్టణంలో నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని ఖండించారు.రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు మాత్రమే పూర్తి అయినప్పటికీ, దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజలను ముఖ్యమంత్రి దగా చేశారని ఆరోపించారు.నీళ్లు నిధులు నియామకాల కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణలో, కెసిఆర్ ప్రభుత్వం అన్ని రంగాలలో ప్రజలను వంచించి దగా చేసిందని ఆయన విమర్శించారు.కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎన్. యస్‌యుఐ, యువజన కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.

కందుకూరు ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన సూర్యాపేట జిల్లా నాయకులు కందుకూరి ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ నివాసంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ప్రవీణ్ కు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ఎర్ర గణేష్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

పులకరించిన తొలకరి వర్షం

- ఆలస్యంగా పలకరించిన తొలకరి వర్షం
- సాగుకు సిద్ధమవుతున్న రైతులు
- ఇంకా అందని ద్రాక్షాల పెట్టుబడి సాయం
- ఆందోళన చెందుతున్న అన్నదాతలు
- ఈసారైనా కల్తీ అరికట్టేనా?

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

ఈ సంవత్సరం విఫలం ఆయన మరో సంవత్సరం తన అదృష్టాన్ని ప్రశ్నించుకోవడంలో రైతన్నకు సాటి ఎవరూ రారు. అలాంటిది జూన్ మాసం ప్రారంభం కాగానే రైతన్న కళ్ళని ఆకాశం వైపే చూడడం ఆనవాయితీ. గత 15 రోజులుగా తొలకరి కొరకు రైతన్న కళ్ళల్లో వొత్తులు వేసుకొని చూస్తున్న రైతన్నకు బుధవారం సాయంత్రం కాస్త ఊరటను ఇచ్చింది. వాతావరణం చల్లబడి తొలకరి వాన కురిసింది. ఇప్పటికే సాగుకు సిద్ధమైన రైతన్న తన పొలాలను దున్నుకొని విత్తనాలను విత్తుకోవడానికి సిద్ధపడ్డారు. మరోసారి రైతన్న తన అదృష్టాన్ని పరిష్కరించుకునేందుకు సిద్ధమవుతున్నాడు. కానీ రైతన్నకు ప్రభుత్వం నుంచి అందవలసిన పెట్టుబడి సాయం ఇప్పటివరకు అందకపోవడంతో రైతన్నలు కాస్త ఆందోళన చెందుతున్నారు. దీనికి తోడు తన అమ్మిన వరి ధాన్యానికి డబ్బులు ఇంకా రాకపోవడం అమ్మిన ధాన్యానికి కోతలు విధించడం రైతన్నకు గత ఏడాది ఖరీఫ్ అంతా ఒడిదుడుకులమయంగా ఉన్న గుండె నిబ్బరం చేసుకొని సాగుకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వం అందించే పెట్టుబడి సాయం రైతన్నకు అంది ఉంటే కాస్త కుస్తో ఆనందంగా రైతన్న పొలం బాట పట్టేవారు. ప్రభుత్వం స్పందించి వరి ధాన్యం, డబ్బులు, పెట్టుబడి సాయాన్ని అందించినట్లయితే తను పెట్టుబడికి ఏ ఇబ్బంది లేకుండా ముందుకు సాగుతాడు.

ఈసారైనా కల్తీ అరికట్టేనా

ప్రభుత్వం ప్రతి సంవత్సరం చెప్పినట్లుగానే కల్తీపై ఉక్కు పాదం చేస్తామని ప్రకటనలు చేయడానికి పరిమితమవుతుంది. ఎంతోమంది దళారులు ఎటువంటి లైసెన్సులు లేకుండా విత్తనాలను రైతన్నలకు అంటగట్టి మోసం జరుగుతున్న అధికారుల్లో కొంచమైనా చలనం లేకపోవడం శోచనీయం. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు స్పందించి లైసెన్స్ లేనివారిపై పిడి యాక్ట్ కేసు నమోదు చేసి రైతులకు న్యాయమైన విత్తనాలు అందించేలా కృషి చేయాలని రైతులు కోరుకుంటున్నారు.

సకాలంలో రైతులకు రుణాలు అందేనా?

మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా అసలే రైతన్న అన్నింటినీ ఓర్చుకొని సాగుకు సిద్ధమవుతుంటే ప్రభుత్వం రైతులపై కాస్తయినా కనికరం లేకుండా ఇప్పటివరకు వ్యవసాయ రుణాల ప్రణాళిక ప్రకటించకపోవడంతో వ్యవసాయదారులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ నానా ఇబ్బందులు పడుతున్నారు. పంట రుణాలు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం.

రైతులకు ప్రత్యేక అవగాహన

ఏ భూమిలో ఏ పంట వేయాలి అనే విషయంపై వ్యవసాయ అధికారులు రైతన్నలకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయనున్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో పత్తి, కంది సాగుపై రైతులు ప్రత్యేక దృష్టి సాధించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం ఆయా మండలాల వారీగా వానాకాలం సీజన్ సంబంధించి ఏ నెలలో ఎంత వర్షపాతం ఉంటే ఏ పంట అనుకూలం అనే అంశంపై మండల వ్యవసాయ అధికారులు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు.



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో నిధులు దుర్వినియోగం

మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు దుర్వినియోగం చేస్తూ సొంత పార్టీ ప్రచారం చేసుకుంటుందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. దశాబ్ది దగా పేరుతో కేసీఆర్ పది తలల దిష్టి బొమ్మను గురువారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయం ఎదుట దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో నియంత పాలన చేస్తున్న కేసీఆర్ ని రాబోయే ఎన్నికల్లో గద్దె దించుతామని పేర్కొన్నారు. అమరుల ఆశయాలను నెరవేర్చే వరకు తెలంగాణ ప్రజల తరపున కాంగ్రెస్ పార్టీ కొట్లాడ్తూనే ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తుంగతుర్తి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం నిధుల దుర్వినియోగం చేస్తూ,అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని ఆరోపిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం మండలకేంద్రంలోని ప్రధాన రహదారిపై దశాబ్ది దగా పేరుతో కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం ప్రధాన రహదారిపై ర్యాలీగా వెళ్లి స్థానిక తహసీల్దార్ రాంప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నరసయ్య, ఎల్లెంఆర్పి నియోజకవర్గ ఇన్‌చార్జి పీసీసీ ప్రధాన కార్యదర్శి బాల లక్ష్మీ, పీసీసీ అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్, జిల్లా నాయకులు తిరుమలప్రగడ కిషన్ రావు, ఆ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, వివిధ మండలాల అధ్యక్షులు నూతనకల్ నాగం సుధాకర్ రెడ్డి, అర్వపల్లి మారెపాక సత్యం, మండల ఉపాధ్యక్షులు మారగాని వెంకటయ్య, పెద్ద బోయిన అజయ్ కుమార్, ఎన్ ఎస్ యు ఐ ఇంచార్జ్ కొండా రాజు, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు జరుపుతున్నారు దశాబ్ది పేరుతో శతాబ్ది కాలాల దోపిడీ జరిగిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్ అన్నారు. గురువారం తిరుమలగిరి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలు మంజూరు చేసినందుకా,పారిశ్రామిక కేంద్రమైన మండల కేంద్రంలో అగ్ని ప్రమాదం నుండి కాపాడడానికి అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేసినందుకామండల ప్రజల ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్ బస్ డిపో మంజూరు చేసినందుకా,అన్ని వీధులలో మురుగు కాలువలు, సీసీ రోడ్లు ఏర్పాటు నిర్మాణం చేపట్టినందుకా దశాబ్ది ఉత్సవాలు జరిపేది అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇలాంటి ఆర్భాటాల మీద కాకుండా అభివృద్ధి పై దృష్టి సారించాలని సూచించారు. భవిష్యత్తులో ప్రజల పక్షాన పట్టణ అభివృద్ధికై ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

హుజూర్ నగర్‌టౌన్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజల సొమ్మును విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ ప్రజలను దగా చేస్తున్నారని కోదాడ మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు ఎన్.ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఇందిరా సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టి సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేసి ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐఎన్‌టియూసి ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, మండల అధ్యక్షులు భూక్య మంజీనాయక్, త్రిపురం అంజన్‌రెడ్డి, కౌన్సిలర్ కస్తాల శ్రావణ్‌కుమార్, నాయకులు గల్లా వెంకటేశ్వర్లు, జక్కుల మల్లయ్య, ముశం సత్యనారాయణ, ఎస్కే .చాందిమియా, కుక్కడపు మహేష్, బెల్లంకొండ వెంకట నారాయణ ,గురవయ్య, రాము , శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు,కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

నిబంధనలకు విరుద్ధంగా, అక్రమ ఫీజులు వసూలు చేస్తున్న ప్రయివేటు,కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకొని, వాటి గుర్తింపును రద్దు చేయాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు,ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొజ్జ సైదులు మాదిగ,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వీరబోయిన లింగయ్య, టీఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ అశోక్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యా వ్యాపారమే లక్ష్యంగా చేసుకొని పుట్ట గొడుగుల్ల పుట్టుకొస్తున్న ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదన్నారు. అనంతరం డిఈఓ అశోక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జన సేవా సమితి అధ్యక్షులుతగుళ్ల జనార్ధన్ యాదవ్,వెంకటేష్ నాయక్ , కోల కర్ణాకర్, మహేష్, వికాస్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

37వ ఒలంపిక్ డే రన్



నవతెలంగాణ - భువనగిరి

పట్టణకేంద్రంలో స్థానిక అమరవీరుల స్థూపం వద్ద 37వ ఒలంపిక్ డే రన్ క్రీడాజ్యోతిని భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి వెలిగించగా, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బాల భాస్కర రావు ఒలంపిక్ డే రన్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రధాన న్యాయమూర్తి జిల్లా కే.మారుతి దేవి ,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్ , జిల్లా గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ గారు, సీనియర్ సివిల్ జడ్జి మురళీమోహన్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వరరావు , భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్మన్ ఏ ఆంజనేయులు , వైస్ చైర్మన్ కిష్టయ్య , ధనంజయ డి వై ఎస్ ఓ యాదాద్రి జిల్లా, డాక్టర్ కే స్టాలిన్ బాబు ఎస్ జి ఎఫ్ ఐ కార్యదర్శి, యాదాద్రి భువనగిరి జిల్లా ఒలంపిక్ కమిటీ ,ఔనుకమపథ నాగారం అంజయ్య కన్వీనర్ నాతి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో 450 మంది క్రీడాకారులు, క్రీడాభిమానులు ఒలంపిక్ ను ఘనంగా నిర్వహించారు. పొన్నగాని కృష్ణమూర్తి గౌడ్ పి ఈ టి ఏ టి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా న్యాయవాదులు బొబ్బల కేశవ రెడ్డి ఏజీబీ. ప్రమోద్ లాయర్ 20 మంది న్యాయవాదులు పాల్గొన్నారు. పూల నాగయ్య కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి, అధ్యక్షులు త్రోబాల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పూర్ణచంద్ర రాజు , ప్రధాన కార్యదర్శి యాదయ్య , శాంతి ట్రాక్ క్లబ్బు ప్రధాన కార్యదర్శి పాండు రంగా , జూడో అసోసియేషన్ కార్యదర్శి ఫర్ వేజ్, టైక్వాండో కార్యదర్శి శ్రీకాంత్, టెన్నికోట్ కార్యదర్శి నరసింహ, హ్యాండ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి కేశ నాగులు, కన్వీనర్ ఒలంపిక్ , న్యాయవాదులు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఎంపీపీ

పిల్లల చదువు, కుటుంబ పోషణకు రూ.7 లక్షల సాయం అందజేత

నవతెలంగాణ -మోత్కూర్



మోత్కూరు ఎంపీపీ రచ్చ కల్పన, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి దంపతులు ఓ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. మోత్కూరు మండలం దాచారం గ్రామానికి చెందిన గుంటోజు మదనాచారి ఇటీవల మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన మదనాచారి మృతి చెందడంతో ఆయన భార్యాపిల్లలు రోడ్డున పడ్డారు. దీంతో స్పందించిన ఎంపీపీ రచ్చకల్పనలక్ష్మీ నర్సింహారెడ్డి దంపతులు ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకొచ్చి ఇద్దరు చిన్నారుల చదువు, కుటుంబ పోషణ కోసం రూ.7 లక్షల ఆర్థిక సాయాన్ని గురువారం ఆ కుటుంబానికి అందజేశారు. ఆర్థిక సాయం చేసి తమకు అండగా నిలిచిన ఎంపీపీ కల్పనలక్ష్మీ నర్సింహారెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాన్ని మానవతాదృక్పథంతో ఆదుకున్న ఎంపీపీ కల్పనలక్ష్మీ నర్సింహారెడ్డిని గ్రామస్తులు అభినందించారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన గ్రామానికి చెందిన భీమనబోయిన మనోజ్ కుమార్ ను ఎంపీపీ కల్పనలక్ష్మీ నర్సింహారెడ్డి పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అండెం రజితరాజిరెడ్డి, ఉపసర్పంచ్ మంగపంఢ్ల ధనమ్మమల్లయ్య, సింగిల్ విండో డైరెక్టర్ ఆకుల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ సూరారం యాదగిరి, జినుకల మల్లయ్య కప్పల లింగయ్య,చిన్నకొమురయ్య, పి.రవి తదితరులు పాల్గొన్నారు.

కవితా గోష్టికి ఎంపికైన నేతాజీ

నవ తెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన కవి, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర యువజన అధ్యక్షుడు కొంపెల్లి నేతాజీ మైసూర్ లో జరిగే తెలుగు, కన్నడ కవితా గోష్టికి ఎంపికయ్యారు. మైసూర్ లో ఈనెల 25న శ్రీశ్రీ కళా వేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో సుమారు 120 మంది కవులతోజరుగుతున్న కవితా గోష్టికి తనను ఎంపిక చేసి ఆహ్వానించారని గురువారం నేతాజీ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలో తెలుగు భాషా స్థాయిని, సాహిత్యాన్ని చాటడానికి, తెలుగు సాహిత్యం పట్ల ఆసక్తిని పెంచాలన్న దృక్పథంతో శ్రీశ్రీ కళావేదిక పని చేస్తుందన్నారు. సాహిత్యం పట్ల ఆసక్తి, కవిత్వం రాయాలనే తపన ఉన్నవారిని ఈ సంస్థ ప్రోత్సహిస్తూ అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. తనను ఎంపిక చేసినందుకు శ్రీశ్రీ కళావేదిక జాతీయ చైర్మన్ ప్రతాప్, కన్వీనర్ రమావతి, అధ్యక్షురాలు లలిత, రాష్ట్ర అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి లకు కృతజ్ఞతలు తెలిపారు.

నాయీ బ్రాహ్మణులకు షేవింగ్ కిట్లు పంపిణీ

నవతెలంగాణ -బొమ్మలరామారం

మండలంలోని మర్యాల, చౌదర్‌పల్లి గ్రామాలలో బీర్ల ఫౌండేషన్ చైర్మన్ ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సహకారంతో గురువారం నాయీ బ్రాహ్మణులకు షేవింగ్ కిట్లు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు ఈదులకంటి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ యువజన నాయకులు దేశెట్టి చంద్ర శేఖర్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు నాగిరెడ్డి కరుణాకర్ రెడ్డి, అన్నారం చంద్రశేఖర్, సంగి చక్రి, ఎల్లేష్, పిడుగు జాని, గోపికృష్ణ,శేఖర్, అలిమ్, జమీల్, శ్రవణ్, భాను, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణానికి చెందిన సుంకరి సిద్దయ్య, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కంతుల శంకర్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేస్తూ 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్, కౌన్సిలర్ సంగు భూపతి , జిల్లా నాయకులు వడ్డేమాను శ్రీనివాస్ ,పంపరి లక్ష్మీ నారాయణ, పెరపు ఆనంద్ ,జూల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ బాలికల హాస్టల్‌కు దరఖాస్తులు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌లోని ఖాళీలకు దరఖాస్తులు స్వీకరించనున్నట్టు పరిసర ప్రాంత విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని హాస్టల్ వార్డెన్ బి.సోనీ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వెనుకబడిన తరగతుల విద్యార్థినులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు ,9885464185 సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

108లో డ్రైవర్స్ ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ- భువనగిరిరూరల్

108 వాహనాలపై అత్యవస సేవలందించడానికి డ్రైవర్స్ పోస్టులకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్టు ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నసీరుద్దీన్ ప్రకటనలో తెలిపారు. డిడైవర్ ఉద్యో గానికి టెన్త్ పాసై, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాడ్జ్ ఉండి, 35 ఏండ్లలోపు ఉన్న వారు అర్హులని, ఎం పికైన వారికి ట్రైనింగ్ (శిక్ష ణ కాలం) 10 రోజులు ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 24న భువనగిరి జిల్లా ఆసుపత్రి 108 కార్యాలయం నందు సంప్రదించాలని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్ లతో పాటు ఒక సెట్ జిరాక్స్ తో రావాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9948538540, 8008935522 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ముశిపట్ల పాల సంఘం చైర్‌పర్సన్‌గా అరుణ

నవతెలంగాణ-మోత్కూరు



మోత్కూరు మండలం ముశిపట్ల గ్రామ పాల సంఘం చైర్‌పర్సన్‌గా సూరం అరుణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం గ్రామంలో పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం ఎన్నికలు నిర్వహించారు. డైరెక్టర్లుగా బి.లావణ్య, ఎన్.స్వప్న, పైళ్ల పెద్ద కవిత, జె. లక్ష్మమ్మ, కె.ఉమ, పైళ్ల అంజమ్మ, సువర్ణ, బాలనర్సమ్మ, సంధ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ అరుణ మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తావన్నారు.

పట్టణ అభివృద్ధి ప్రణాళికా సమావేశం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం పట్టణ అభివృద్ధి ప్రణాళిక సమావేశం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చైర్మెన్ వస్పరి శంకరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.కమిషనర్ చక్రపాణి సమావేశానికి అధ్యక్షత వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా తొలి దశ,మలి దశ ఉద్యమించిన అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, మౌనం పాటించి అమరుల సంస్మరణ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ మొరిగాడి మాధవి వెంకటేష్ , కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా అన్నెపర్తి జ్ఞానసుందర్

నవతెలంగాణ - తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నెపర్తి జ్ఞానసుందర్ ను కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం బుధవారం టీపీసీసీ అధికార ప్రతినిధిగా నియమించింది.విద్యార్థి దశ(ఎన్ ఎస్ యు ఐ) నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ,ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఒకే పార్టీలో ఉంటూ ప్రజాసేవలో నిమగ్నమై,అహర్నిశలు ప్రజల శ్రేయస్సు కోసం పరితపించే నాయకులు జ్ఞానసుందర్‌ను అధిష్ఠానం గుర్తించి అధికార ప్రతినిధిగా నియమించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో అధికార ప్రతినిధిగా నియమించినందుకు పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి, సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ,ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేసి రానున్న ఎన్నికల్లో తుంగతుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తానని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా నిలుస్తానని కార్యకర్తలే తనకు బలం, బలహీనత అని స్పష్టం చేశారు.